
# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 14, సెప్టెంబర్ 2024 16 పేజీలు


## నిమజ్జనోత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలి

- శాంతియుత వాతవరణంలో నిమజ్జనం జరుపుకోవాలి
- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



16లో...

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: సిరిసిల్ల పట్టణంలో 17 జరిగే వినాయక నిమజ్జనం శాంతియుత వాతవరణంలో జరుపుకోవాలని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.



2 లో..

## పండుగల నేపథ్యంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తవద్దు

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: గణేష్ నిమజ్జనం, మిలాద్ ఉల్ నబీ పండుగల నేపథ్యంలో శాంతి కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమన్వయ సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉత్సవ కమిటీ ప్రతినిధులు అధికారులకు, పోలీసులకు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. పండుగల నేపథ్యంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎలాంటి అపశ్రుతుల తావులేకుండా ఆనందోత్సాహాల నడుమ భక్తి శ్రద్ధలతో నిమజ్జనోత్సవం మీలాద్ ఉన్ నబి వేడుకలను జరుపుకోవాలని కోరారు. ఎలాంటి వదంతులను నమ్మవద్దని, పరస్పర సహకారంతో గణేష్ ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని అన్నారు.

## బోర్డులకే పరిమితమైన క్రీడా ప్రాంగణం



2 లో..

### తనిఖీలు నిర్వహించే అధికారులు లేకపోవడం బాధాకరం

చిగురుమామిడి, ప్రభాతవార్త : చిగురుమామిడి మండల కేంద్రంలో నిర్లక్ష్యం తాండవిస్తుంది. అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు ఆర్భాటంగా, వేలాది రూపాయల ప్రజా, ప్రభుత్వ ధనం ఖర్చు చేసి మొక్కుబడిగా క్రీడా ప్రాంగణం నిర్మించి వదిలేశారు. క్రీడా ప్రాంగణం నిరుపయోగంగా మారి అందులో పిచ్చి మొక్కలు కంచెలాగ పెరిగి చూడటానికి కళాహీనంగా మారింది.

## విద్యా ప్రమాణాల పెంపుపై నిర్దేశించుకునే లక్ష్యాలను సాధించాలి

తుర్కలమద్దికుంట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



2లో...

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు దిశగా నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలోని తుర్కలమద్దికుంట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

## రోళ్లవాగు ప్రాజెక్టు సందర్శించిన జిల్లా కలెక్టర్



2లో...

బీర్‌పూర్,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని అతిపెద్ద ప్రాజెక్టు రోళ్లవాగు ప్రాజెక్టును కలెక్టర్ సత్య ప్రసాద్ సందర్శించారు.




# పండుగల నేపథ్యంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తవద్దు





మొదటి పేజి తరువాయి...

పండుగల నేపథ్యంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎలాంటి అపశ్రుతుల తావులేకుండా ఆనందోత్సాహాల నడుమ భక్తి శ్రద్ధలతో నిమజ్జనోత్సవం మీలాద్ ఉన్ నబి వేడుకలను జరుపుకోవాలని కోరారు. ఎలాంటి వదంతులను నమ్మవద్దని, పరస్పర సహకారంతో గణేష్ ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని అన్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. నిమ్జన ఉత్సవం సాఫీగా జరిగేలా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ వేడుకల సందర్భంగా ఎవరైనా అల్లర్లు సృష్టించేందుకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు ప్రయత్నించే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ మేరకు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. శాంతి కమిటీ సభ్యులు పరస్పరం సహకరించుకోవడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. పరస్పర సహకారంతో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని, అధికారులకు అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్‌లు లక్ష్మీ కిరణన, ప్రఫుల్ దేశయ్, మున్సిపల్ కమీషనర్ చాహత్ బాజ్ పాయ్, ట్రైని కలెక్టర్ అజయ్ యాదవ్, డీఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవో మహేశ్వర్, శాంతి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అధిక సంఖ్యలో ప్రజలు వేచి చూడకుండా రిజిస్ట్రేషన్లు, మ్యూటేషన్ డాక్యుమెంట్లను త్వరితగతిన సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. రామగుండం సబ్ రిజిస్టర్ కార్యాలయం తరలించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి సబ్ రిజిస్టర్ బి.కుమార్, రామగుండం సబ్ రిజిస్టర్ తిరుపతి, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# రోళ్లవాగు ప్రాజెక్టు సందర్శించిన జిల్లా కలెక్టర్

మొదటి పేజి తరువాయి...

ప్రాజెక్టులో గల నీటిమట్టం,ప్రాజెక్టు గేట్ల నిర్మాణం,ముంపుకు గురయ్యే అటవి ప్రాంతాలను పరిశీలించారు.ప్రాజెక్టుకు సంబంధించిన అటవి ప్రాంతం వివరాలు ప్రాజెక్టు వివరాలనురేంజ్ ఆఫీసర్ శ్రీనాథ్,చక్రునాయక్‌లను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ప్రాజెక్టుకు సంబంధించిన అటవి అనుమతులు లభించినట్లు డిఇఇ చక్రునాయక్ తెలిపారు.ముంపుకు గురయ్యే అటవి ప్రాంతానికి బదులు వేరే పెగడపల్లి గొల్లపల్లి మండలాల్లో 890 ఎకరాల్లో అటవి భూమి కేటాయించినట్లు తెలిపారు.త్వరలోనే రోళ్లవాగు ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టంతో త్వరలోనే కలకలలడుద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్,ప్రాజెక్టు మేనేజర్ మహేష్,ఎంఆర్‌వో మజూద్ హుద్దిన్,గిరిధావర్ శ్రీనివాస్,రేంజ్ ఆఫీసర్ వంగ శ్రీనాథ్, గంగారాం,కిరణ్,శ్రీనివాస్,ఎంపిడివో లచ్చాలు,ఇరిగేషన్ ఇంజనీర్ అనిల్,తదితరులు పాల్గొన్నారు.



## ప్రాణాలు కాపాడే వైద్యుల ప్రాణలకే రక్షణ కరువు

**- డాక్టర్లపై దాడులను అరికట్టాలి - జిల్లా కేంద్రంలో వైద్యుల భారీ నిరసన ర్యాలీ**




**పెద్దపల్లి, ప్రభాతవార్త:** మేము దేవుళ్లం కాదని, మాకు అతీత శక్తులు లేవని, ప్రాణాలు కాపాడే వైద్యుల ప్రాణలకే రక్షణ కరువయ్యిందని, భయపడుతూ రోగులకు వైద్యం అందించే ధీన స్థితిలో వైద్యులం ఉన్నామని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు అన్నారు. పెద్దపల్లి సిద్ధార్థ పిల్లల ఆసుపత్రి ఫర్నిచర్ ధ్వంసం చేసి ఆసుపత్రి వైద్యుడు కొక్కుల రాజేష్‌పై కత్తితో విచక్షణ రహితంగా దాడి చేయడాన్ని ఖండిస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐఎంఎ కార్యాలయంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఐఎంఎ నాయకులు పాల్గొని జిల్లా కేంద్రంలో ప్రైవేట్ వైద్యులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ కమాన్ చౌరస్తా వరకు నిర్వహించి, రాజీవ్ రహదారిపై మానవహారం చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని సిద్ధార్థ పిల్లల ఆసుపత్రివ వైద్యుడు కొక్కుల రాజేష్‌పై హత్యాయత్నానికి పాల్పడ్డ అమానవీయ సంఘటను తీవ్రంగా ఖండించారు. ఖదీర్ రేష్మా దంపతుల కూతురు నబియా అనారోగ్యానికి గురై మృతి చెందిందని, డాక్టర్ నిర్లక్ష్యంతో జరిగిన సంఘటన కాదని అన్నారు. వైద్యుల తప్పిదంతో ఘటనలు జరిగితే చట్ట ప్రకారం శిక్షపడేలా వ్యవహరించాలే తప్పా దాడులు చేయడం సరైందికాదని అన్నారు. వైద్యులపై ఇలాంటి దాడులను అరకిట్టేందుకు చర్యలు తీసుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టాలు తీసుకు రావాలని, ఈ ఘటనలో నిందితున్ని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసుదేవా రెడ్డి, టి.వెంకటేశ్వర్ రావు, లక్ష్మణ్ రావు, రోహిత్, కృష్ణా రెడ్డి, జిల్లాలోనిఅన్ని ఆసుపత్రి డాక్టర్లు, మెడికల్ అసోసియేషన్ సభ్యులున్నారు.

## విద్యా ప్రమాణాల పెంపుపై నిర్దేశించుకునే లక్ష్యాలను సాధించాలి

మొదటి పేజి తరువాయి...

శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ మర్ష పెద్దపల్లి మండలంలోని తుర్కలమద్దికుంట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండటం గమనించిన కలెక్టర్ పిల్లల హాజరుపై సైతం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రెగ్యూలర్‌గా పాఠశాలకు రాని విద్యార్థులను ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజూలత, సంబంధిత అధికారులు తదితరులున్నారు.




## డాక్టర్‌ను హతమార్చేందుకు కత్తితో దాడి చేసిన నిందితుడు అరెస్ట్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తన పాప చావుకు డాక్టర్ అందించిన వైద్యమే కారణమంటూ ఆవేశంలో డాక్టర్‌ను హతమార్చేందుకు కత్తితో దాడి చేసిన నిందితున్ని పెద్దపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. పెద్దపల్లి కాలేజ్ గ్రౌండ్ ముందు గల శ్రీ సిద్ధార్థ ఆసుపత్రి డాక్టర్ కొక్కుల రాజేష్‌ను చంపే ఉద్దేశ్యంతో కత్తితో దాడి చేసిన పెద్దపల్లి చింతలవాడకు చెందిన ఎండి.ఖదీర్ హుస్సేన్‌ను పెద్దపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. పండ్ల వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్న ఎండి.ఖదీర్ హుస్సేన్ తన కూతురైన 7 నెలల వయస్సుగల అబిహ నంజుతో అనారోగ్యానికి గురై ఈ నెల 8న సిద్ధార్థ ఆసుపత్రిలో చేరినట్లు, ఇదే క్రమంలో చికిత్స అనంతరం 10వ తేదీన డిశ్చార్జ్ అయ్యిందని, ఆ తరువాత 12న ఉదయం ఆసుపత్రికి ఇంజక్షన్ కోసం రాగా డాక్టర్, నర్సులు ఇద్దరు అబీహాకు వైద్యం అందించి, పరిస్థితి విషమించగా, మెరుగైన వైద్యం కోసం డాక్టర్ సూచన మేరకు కరీంనగర్‌లోని స్పర్శ ఆసుపత్రికి తరలించగా, మధ్యాహ్నం 3.30గంటలకు అదే ఆసుపత్రిలో అబీహా మృతి చెందిందని తెలిపారు. డాక్టర్, నర్స్ ఇద్దరు నిర్లక్ష్యంగా వైద్యం అందించడం వలననే తన కూతురు చనిపోయిందని కోపంతో డాక్టర్‌ను చంపాలనే ఉద్దేశ్యంతో ఖదీర్ కత్తి తీసుకొని డాక్టర్‌పై దాడి చేసి గాయపరిచాడని తెలిపారు. నేరస్తున్ని అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.



## బోర్డులకే పరిమితమైన క్రీడా ప్రాంగణం

మొదటి పేజి తరువాయి...

ఇలా పట్టించుకోకుండా వదిలి వేయడం వెనుక కారణం ఏమై ఉంటుందో..? కేవలం ఎంబీ చేసుకొని వేలాది రూపాయల బిల్లులు డ్రా చేసుకోవడం పరిపాటిగా మారిందని, ఇట్టి క్రీడాప్రాంగణం వాడుకలోకి వస్తే మార్నింగ్ వాకింగ్, ఉదయ కాలం, వేకువ జామున సేద తీరటానికి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చిగురుమామిడి గ్రామ ప్రజలు ప్రభాతవార్తతో చెబుతున్నారు. ప్రారంభోత్సవంలో ఉన్న ఆర్భాటం ఆచరణలో లేకపోవడం బాధాకరం. ఇప్పటికైనా పంచాయితీ అధికారులు, స్పెషల్ ఆఫీసర్ చిగురుమామిడి క్రీడాప్రాంగణంపై దృష్టి సారించి వాడుకలోకి తీసురావాలని లేదంటే కలెక్టర్‌కు ఫిర్యాధు చేయడం తప్పదని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

# డిప్యూటీ సిఎం పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**- హెలిప్యాడ్, శంకుస్థాపన, మీటింగ్ ప్రాంతాల పరిశీలన**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

డిప్యూటీ సిఎం పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు కల్పించడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. నేడు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క పెద్దపల్లి జిల్లాలోని నంది మేడారం వద్ద హెలిప్యాడ్, కాచాపూర్, పెద్దపల్లి, రంగాపూర్, రాఘవాపూర్ కార్యక్రమాలలో పాల్గొననున్న నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి డిసిపి చేతనతో కలిసి గురువారం భద్రత ఏర్పాట్లను, బందోబస్తు ఏర్పాట్లను నంది మేడారంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్, ధర్మారం, కాచాపూర్, పెద్దపల్లి రంగాపూర్, రాఘవాపూర్‌లలో పలు సబ్ స్టేషన్‌ల భూమి పూజ, శంకుస్థాపన చేసే స్థలాలు, ధర్మారంలోని వ్యవసాయ మార్కెట్, పెద్దపల్లి జెండా చౌరస్తాలో సభ వేదికలను సందర్శించి, భద్రతపరమైన ఏర్పాట్లను పరిశీలించారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా భద్రత చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు. పలు ప్రాంతాల నుంచి బహిరంగ సభకు వచ్చే వాహనాలకు, ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, పర్యటన సజావుగా సాగేలా కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర రావు, పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్, ఎస్ఐలు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో ఎండి డబ్ల్యూ ఎలక్ట్రిక్ బైక్ షోరూం

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎండిడబ్ల్యూ ఎలక్ట్రిక్ బైక్ షో రూమ్‌ను ఎండిడబ్ల్యూ కంపెనీ మేనేజర్ శ్రీకాంత్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఐడిలో గెలుపొందిన వారికి ఎండిడబ్ల్యూ ఎలక్ట్రిక్ కంపెనీ మేనేజర్ శ్రీకాంత్, కాల్వశ్రీరాంపూర్ నిర్వాహకులు వంగల రాజిరెడ్డిలు కొనుగోలు దారులకు ఎలక్ట్రిక్ బైక్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఎండిడబ్ల్యూ ఎలక్ట్రిక్ కంపెనీ మేనేజర్ శ్రీకాంత్ మాట్లాడుతూ వాతావరణ కాలుష్యాని నిర్మూలించడానికి ఎలక్ట్రిక్ బైకులు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. రానున్న కాలంలో పెట్రోల్ బైకులు ఉండవని ఎలక్ట్రిక్ బైకులు కార్లు ఇప్పటికే మార్కెట్లోకి విడుదల అయ్యాయన్నారు. ఎలక్ట్రిక్ బైకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వంగల రాజిరెడ్డి, కంపెనీ ప్రతినిధులు గణపతిరెడ్డి, మూల శ్రీనివాస్, జాన్, రాజేందర్, శంకర్, శ్రీలత, తిరుపతిరెడ్డి, నాయకులు బండ రవీందర్‌రెడ్డి, పులి ఇంద్రకరణ్‌రెడ్డి, జక్కె రవీందర్, కొనుకటి మల్లా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటర్ జాబితా విడుదల చేసిన ప్రత్యేక అధికారి

జూలపల్లి, ప్రభాతవార్త :



జూలపల్లి మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామ సచివాలయం ఆవరణలో శుక్రవారం రోజున ముసాయిదా ఓటర్ జాబితా విడుదల చేసిన ప్రత్యేక అధికారి వెంకట శివ ప్రసాద్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్ జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 14 నుండి 21 వ తేదీ వరకు ఓటర్ లిస్ట్ లో పేర్లు గాని ఓటర్ జాబితాలో తప్పులు ఉంటే సరిచేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నేరుడుకొమ్ము సాగర్‌రావు, కరోబర్ రేవవేని ఆంజనేయులు, ఆశ వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక పూజల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ దంపతులు

ఎలిగేడు, ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలోని బీసీ కాలనీ రేగులగడ్డ ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో శుక్రవారం ఎలిగేడు మాజీ ఎంపిపి తానుపర్తి స్రవంతి మోహన్‌రావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరు వెంట నిర్వాహకులు ఉన్నారు.



## మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టిన జిపి సిబ్బంది

ఓదెల, ప్రభాతవార్త :



ఓదెల మండల కేంద్రంలో గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పర్యటన సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో ప్రజలు మంచినీటి సమస్య గురించి కలెక్టర్‌కు విన్నవించగా వెంటనే గ్రామపంచాయతీ కార్యదర్శికి మంచినీటి సమస్య వెంటనే పరిష్కారం చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ సూచన మేరకు శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రారెడ్డి వెంటనే స్పందించి పెండం సదయ్య ఇంటి నుండి కెనాల్ వరకు మిషన్ భగీరథ నీటిని పైప్ లైన్ ద్వారా అందించడానికి ఎస్సీ కాలనీ ట్యాంక్ నుండి వచ్చే పైప్ లైన్ కనెక్షన్ కలిపి నల్లాల ద్వారా త్రాగునీరు అందించడానికి చర్యలు చేపట్టినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రారెడ్డి తెలిపినారు.

## ఉపాధ్యాయులపై విచారణ

**- ఇన్చార్జి డీఈవో జనార్ధన్‌రావు**

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలం తారుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రవర్తించడంపై శుక్రవారం ఇన్చార్జి డిఈవో జనార్ధన్ రావు విచారణ చేపట్టారు. విచారణ అనంతరం పూర్తి వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయులపై విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ కొనసాగిస్తున్నట్లు స్థానిక ఎస్సై ఎస్ వెంకటేష్ తెలిపారు.



# నేరాలు-దారుణాలు

## అక్రమంగా దాచిన 70 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

మల్యాల, ప్రభాతవార్త :



మల్యాల మండలం కొండగట్టు దిగువ ప్రాంతంలోని పెద్దమ్మల కాలనీలో కొందరు అక్రమంగా నిల్వచేసిన సుమారు 70 క్వింటాళ్ల ప్రజా పంపిణీ పథకంకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని శుక్రవారం స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. పక్కా సమాచారం మేరకు మల్యాల ఎస్సై నరేష్ కుమార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి, సివిల్ సప్లై డిప్యూటీ తహాశీల్దార్ శ్రీనివాస్, ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వామి పోలీసులు కలిసి తనిఖీలు చేసి అక్రమంగా నిల్వచేసిన బియ్యాన్ని పట్టుకొని మల్యాలలోని సివిల్ సప్లై గోదాంకు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

**- ఒకరు మృతి, మరొకరికి గాయాలు**

ఎల్లారెడ్డి, పేట, ప్రభాతవార్త.

ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట గ్రామ శివారులోని ఎల్లమ్మ గుడి సమీపంలో గంభీరావుపేట- ఎల్లారెడ్డిపేట ప్రధాన రహదారి రెండు ద్విచక్ర వాహనాలు శుక్రవారం ఢీకొన్నాయి. ఈ సంఘటనలో గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన దానబోయిన రాజు (45) తీవ్ర గాయాలయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. నర్మల గ్రామం నుంచి గంభీరావుపేట మీదుగా దానబోయినన రాజు టిఎస్ 23 డి 0910 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై వేగంగా వస్తుండగా కోరుట్లపేట గ్రామానికి చెందిన హనుమ ఎరుకల పెద్ద పోచయ్య తన ద్విచక్ర వాహనంపై పొలం వద్దకు వెళ్లి ఇంటికి తిరిగి వెళ్తుండగా, గంభీరావుపేట-ఎల్లారెడ్డిపేట ప్రధాన రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. తీవ్రంగా గాయపడ్డన రాజు అక్కడికక్కడే మృతి చెందగా, పోచయ్య చెయ్యి విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. 108 ద్వారా పోచయ్యను ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని ఎల్లారెడ్డిపేట పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకొని రాజు మృతదేహాన్ని సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. దానబోయిన రాజుకు భార్య సుమలత, కుమారుడు వంశీ ఉన్నారు. కాగా రాజు మరణంతో ఆయన కుటుంబం శోకసంద్రంలో మునిగింది.

**SUMMONS FOR SETTLEMENT OF ISSUES**
**(Order V Rule 1,3,5 & 20 of CPC)**
**IN THE HONOURABLE COURT OF PRL. DISTRICT JUDGE AT SIDDIPET**
**O.S.NO.8/2024**
Between:
**R.A.S. Ravisankar & 71 others ...Plaintiffs**
And
**Vepa Lakshmi & 27 others ...Defendants**
To
**1. Bommakanti Krishna Veni,** W/O. M.A. Srinivasan, Aged about: 72 yrs, Occupation: Retired servant, Resident of: T2-1320, 8 Incline colony, Godhavari Ghani, Karimnagar. **(Def.No.14)**
Whereas the Plaintiffs has instituted the above suit for partition of suit Schedule property which is coming up for hearing on 16/10/2024 at 10-30 A.M., and your appearance in this court either in person or through your counsel for answering all material questions relating to the above suit is essential on **16/10/2024 at 10-30 A.M.,** and you have to file your written statement in the suit within 30 days from the date of this publication, and in case of your failure to do so the above suit will be heard and determined in your absence.
This notice is published as per the orders of the Hon'ble court of Prl. District Judge, Siddipet dated 8/8/2024 in I.A.No.535/24 in O.S.No.8/2024.
**M.L. Narasimham**
**Counsel for Petitioners / Plaintiffs**
**Siddipet 12/9/2024 Cell: 9885611455**

**NOTICE TO SHOW CAUSE (GENERAL FORM)**
**(Under Order V Rule 20 CPC)**
**IN THE HONOURABLE COURT OF PRL. DISTRICT JUDGE AT SIDDIPET**
**I.A.No.339/2024**
**In**
**O.S.NO.8/2024**
To
**1. Bommakanti Krishna Veni,** W/O. M.A. Srinivasan, Aged about: 72 yrs, Occupation: Retired servant, Resident of: T2-1320, 8 Incline colony, Godhavari Ghani, Karimnagar. **(Res.No.14)**
Whereas the Petitioners/Plaintiffs has filed the above Petition seeking injunction from alienation of the Petition schedule property, and the same is coming up for hearing on 16/10/2024 at 10-30 A.M., and your appearance in this court either in person or through your counsel for answering all material questions relating to the above petition is essential on **16/10/2024 at 10-30 A.M.,** and you have to file your counter in the petition , and in case of your failure to do so the above petition will be heard and determined in your absence.
This notice is published as per the orders of the Hon'ble court of Prl. District Judge, Siddipet dated 8/8/2024 in I.A.No.622/24 in I.A.No.339/2024 in O.S.No.8/2024.
**M.L. Narasimham**
**Counsel for Petitioners / Plaintiffs**
**Siddipet 12/9/2024 Cell: 9885611455**

# ఎస్‌జీఎఫ్ పోటీల్లో శ్రీసరస్వతీ శిశుమందిర్ విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణంలో నిర్వహించిన మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించి పోటీల్లో శ్రీసరస్వతీ శిశుమందిర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఖోఖో అండర్ -14విభాగంలో బాలికలు ద్వితీయ స్థానంలో నిలిచారు. వ్యక్తిగత విభాగంలో అండర్-14లాంగ్‌జంప్‌లో భువన కృతి మొదటి స్థానాన్ని కైవసం చేసుకోగా, ఎస్‌జీఎఫ్ నిర్వాహకులు బహుమతి ప్రదానం చేశారు. ఆటలపోటీలో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల యాజమాన్య పక్షాన ఘనంగా సన్మానించారు. సరస్వతీ శిశుమందిర్‌లో విద్యతో పాటూ శారీరక సామార్థ్యాన్ని పెంపొందించే యోగ, ఆటల పోటీలు ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనే విధంగా పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు గోపు వెంకటేష్, కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్, పాఠశ్శాల ప్రధాన కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, కార్యవర్గ సభ్యులు కొండబత్తిని అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక విధ్యార్థుల నమోదు కార్యక్రమం


కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:



మండలంలోని మోహన్‌రావుపేట గ్రామ ఒడ్డేర కాలనిలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్ ప్రత్యేక విధ్యార్థుల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విధ్య,పుస్తకాలు యూనిఫాములు,పలు సౌకర్యాలు కల్పిస్తుందని పిల్లలని ప్రభుత్వ పాఠశాల చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉఫాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్ ప్రణయ, యూత్ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యూత్‌ల అధర్వంలో కుంకుమ పూజలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని వినాయక నవరాత్రోత్సవాల భాగంగా చిన్నమెట్‌పల్లి గ్రామంలో నవవయుగ యూత్,గ్రేట్ ఇండియా యూత్, అదర్శ యూత్‌ల అధర్వంలో కుంకుమ పూజలు,మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్య క్రమంలో యూత్ సభ్యులు కోట్టాల మహిపాల్,గడ్డం సాయిరెడ్డి,ఏనుగు గంగారెడ్డి,సందిరెడ్డి తిరుపతి,ఏలేటి రాజేంధర్,దువాక రాజేష్, చిరంజీవి, కల్లేడ దివాకర్,రాజు,మోహన్‌రెడ్డి,ఖాసీం,సురేష్,సతీష్,యూత్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు జిల్లా ప్రధాన కార్యదర్శికి సన్మానం

పెగడపల్లి- ప్రభాతవార్త :

మండలంలోని రాములపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్, మాజీ సింగల్‌విండొ చైర్మన్ ఆమిరిశెట్టి లక్ష్మీనారయణ జగిత్యాల జిల్లా మున్నూరుకాపు సంఘం ప్రధాన కార్యర్శిగా ఎకగ్రీవంగా ఎన్నికైనందును కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పార్టీ కార్యాలయ ఆవరణలో లక్ష్మీనారయణను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు సన్మానించి శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, కాంగ్రెస్ నాయకులు పూసాల తిరుపతి, కడారి తిరుపతి, ఇస్లావత్ రవినాయక్, తోట మల్లేశం, ఆకుల విష్ణు, చెట్ల కిషన్, దీకొండ మహేంధర్, కుంచె రాజేంధర్, కొత్త శ్రీనివాస్, రమేష్, కట్ల శ్రీనివాస్, రాజేంధర్, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.



## ముసాయిదా ఓటర్ల జాబితా

కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర సంఘం ఆదేశా మేరకు కోరుట్ల మండల 15 గ్రామల ముసాయిదా ఓటర్ల జాబితాను వార్డు వారిగా ప్రచురించినట్లు ఎంపీడీఓ వోదెల రామకృష్ణ తెలిపారు. ఈమేరకు నోటిసు బోర్డులో ఉన్న ఓటర్ల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈనెల 14 నుండి 21 వరకు గ్రామపంచాయతి,ఎంపీడీఓ కార్యాలయల్లో తెలియజేయాల్సిందని కోరారు.

## సంఘంపల్లిలో వైభవంగా కుంకుమ పూజ

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని సంఘం పల్లి గ్రామంలో వినాయకుని వద్ద శుక్రవారం మహిళలు కిరణ్ శర్మ ఆద్వర్యంలో కుంకుమ పూజ తో పాటుగా గౌరీ పూజను అత్యంత వైభవంగా భక్తి శ్రద్దలతో నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామప్రజలు యువకులు తదితరులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు ఆరెస్ట్

పెగడపల్లి- ప్రభాతవార్త :



బిఆర్ఎస్ పార్టీ ఆందోళన పిలుపు మేరకు శుక్రవారం ఉదయం బిఆర్ఎస్ నాయకులను ముందస్తు ఆరెస్ట్ చేసి ఎస్ఐ రవికిరణ్ పెగడపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, నాయకులు గుర్రం తిరుపతి రెడ్డి, కంబల్ల ముని, మడిగల తిరుపతి, బోగ లక్ష్మీనారయణ, పోనగంటి రాజయ్య తదితరులను ఆరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

## వినాయకుని మండపాల్లో ప్రత్యేక పూజలు చేసిన విప్

పెగడపల్లి- ప్రభాతవార్త :



మండల కేంంద్రంలో వినాయకచవితి సందర్బంగా వినాయక మండపాల్లో కొలువుదీరిన వినాయకులను ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ శుక్రవారం దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటి సభ్యులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు విప్‌కు అందజేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు, నాయకులు తాటిపర్తిశోభరాణి, ఒరుగల శ్రీనివాస్, బుర్ర రాములు గౌడ్, గండ్ర వెంకట్ రావు, చాట్ల భాస్కర్, కుంచె రాజేంధర్, చాట్ల ప్రశాంత్, మ్యాకల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## వినాయక ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలి : జువ్వాడి

కోరుట్ల, ప్రభాతవార్త

వినాయక నవరాత్రోత్సవాలను ఘనంగా జరుపుకోవాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పట్టణంలో వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా, ఘనంగా జరుపుకునే సంస్కృతీ సంవత్సరాల తరబడి కొనసాగు తుందన్నారు. ఆది దేవునికి చక్కగా పూజలు చేసి ఆయన ఆశీస్సులు అందుకోవాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను చేస్తున్న ప్రయత్నాలకు వినాయకుని శుభాశీస్సులు ఉండాలని కోరామన్నారు. యువకులు, కుల సంఘాల నిర్వాహకులు వినాయక ఉత్సవాలను చక్కగా నిర్వహిస్తున్నారని, నిమజ్జనం సంబరంగా నిర్వహించుకోవాలని కోరారు.

## పలు వినాయక మండపాల వద్ద పూజలు, అన్నదానాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని పలు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. పట్టణంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద మహిళలకే కుంకుమ పూజలు నిర్వహించారు. స్థానిక మోచీ సంఘం, పటేల్స్ యూత్, మహదేవస్వామి ఆలయం, త్రిశక్తి మాతాలయంలో త్రిశక్తి యూత్, అంబేడ్కర్‌నగర్ హిందూ సేన యూత్‌లలో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్, సింగిల్ విండో చైర్మెన్ ఎలిశెటి భూంరెడ్డి, కౌన్సిలర్ మోర్తాడ్ లక్షీనారాయణలు పాల్గొని మొక్కులు తీర్చుకొని అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ఈ వేడుకల్లో ఆయా మండపాల నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం వరద బాధితులకు న్యాయవాదుల విరాళం

కోరుట్ల, ప్రభాతవార్త



ఖమ్మంలో వరద భీభత్సంతో చాలామంది నిరాశ్రయులు కాగా వారి కోసం కోరుట్ల బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాదులు తమ వంతు సహాయం అందించి ఆదుకోవాలని ముందుకు వచ్చి రూ. 20వేల ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మంలో వచ్చిన వరద భీభత్సంలో ఎంతో మంది ప్రజలు నిరాశ్రయులుగా మారడం, తాగునీటి సౌకర్యం లేక చిన్న పిల్లలు సైతం కలుషితమైన నీరు తాగడం వల్ల ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నట్లు టీవీల ద్వారా వీక్షించి చలించిపోయామన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులో ఉన్న ప్రజలు సహాయం అందించాలనే ఉద్దేశ్యంతో రూ. 20వేల వరకు సమకూర్చి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్‌రావు ద్వారా జూనియర్ సివిల్ జడ్జీ కె.పావనకి అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# అయోమయంలో రైతులు రుణమాఫీపై స్పష్టత ఏది..?

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :
రుణమాఫీ కాలేదని ఇటీవల జగిత్యాల జిల్లా భూషణరావుపేటకు చెందిన రైతు ఆత్మహత్యాయత్నం చేసుకోవడంపై రైతులతో పాటు అందరినీ తీవ్రంగా కలిచివేసింది. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా రుణమాఫీ కానీ రైతులు వేల సంఖ్యలో ఉన్నారు. రుణమాఫీ కాక రైతులు ఆవేదనతో ఆత్మహత్యలు చేసుకొని పరిస్థితి ఏర్పడుతుంది. రెండు లక్షల పైన ఉన్న డబ్బులు కట్టాలా వద్దా కడితే ఎప్పుడు రుణమాఫీ చేస్తారో వంటి విశాలపై ఎలాంటి మార్గదర్శకాలు చూపకపోవడం రైతులు బ్యాంకుల చుట్టూ ఆపీసర్ల చుట్టూ తిరుగుతూ తమ వ్యవసాయ పనులు చేసుకోలేక బ్యాంకు చుట్టి తిరగలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు రుణమాఫీ కాని రైతులకు రుణమాఫీ ఎప్పుడు అవుతుందో ఎలాంటి వివరాలు తెలియజేయకపోవడం రైతులు ఆవేదన గురి అవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రుణమాఫీ పైన ప్రత్యేక మార్గదర్శకాలు తెలియజేయాలని సదరు ఆవేదన చెందుతున్న రైతులు కోరుతున్నారు. మున్ముందు ఎలాంటి ఆత్మహత్యలకు రైతులు పాల్పడకుండా చూసే బాధ్యత ప్రభుత్వం సంబంధిత అధికారులపైనే ఉంది.

# బిఆర్ఎస్ నాయకులు అరెస్టు అప్రజాస్వామికం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



మాజీ మంత్రి హరీష్‌రావుతోపాటు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల అక్రమ అరెస్టుకు నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరిన గొల్లపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లం రమేష్,మండల కో ఆర్డినేటర్ బోయపోతు గంగాధర్,మాజీ మార్కెట్ చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు,సోషల్ మీడియా మండల కన్వీనర్ కోమల్ల జలేంధర్,యూత్ మండల ఉపాధ్యాక్షుడు సల్లూరి శోభన్‌గౌడ్,బిఆర్ఎస్‌వి మండల ప్రధాన కార్యదర్శి పల్లెర్ల వినయ్,సీనియర్ నాయకులు జనుప వెంకటేష్,ముద్దం లక్ష్మణ్‌గౌడ్,రత్నం,దావుల రాకేష్,వినోద్‌లను అరెస్టు చేసి గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కోఆర్డినేటర్ గంగాధర్ మాట్లాడుతూ నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న వారిని అర్థరాత్రి అక్రమ అరెస్టులను మేము ఖండిస్తున్నామని ఈ అరెస్టు అప్రజాస్వామికమని హైదరాబాద్‌లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిని ముట్టడించి దాడి చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని నాయకులను అర్థరాత్రి అరెస్టు చేసినంత మాత్రాన పోరాటం ఆగదన్నారు.

## శ్రీవిఘ్నేష్ గణేష్ మండలి ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం

భీమారం,ప్రభాతవార్త :



భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో శ్రీవిఘ్నేష్ గణేష్ మండలి వారి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మొదటగా గణేశుడికి పూజలు చేసి, అనంతరం ప్రభుత్వ పాఠశాల పిల్లలతో పాటు గ్రామంలోని వారికి అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండలి సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అన్నదానికి వంటలు చేసిన గౌరి భూమయ్యాని శాలువాతో సన్మానించారు. ఈ సందర్బందా ఆయన మాట్లాడుతూ గణేశుడిని భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించాలని, నిమజ్జనంలో జాగ్రత్తలు వహించాలని అన్నారు.

## జాబితాపూర్‌లో మృతుల కుటుంబాలకు పరామర్శ

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండల జాబితాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ అంకం మమత అనారోగ్యంతో మరణించగా వారి పార్థీవదేహానికి నివాళులర్పించి వారి భర్త అంకం సతీష్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూరల్ మండల యూత్ అధ్యక్షులు సదానందం తండ్రి పిన్నంశెట్టి లింగయ్య అనారోగ్యంతో మరణించగా వారి పార్థీవదేహానికి నివాళలర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,వెంట అర్బన్ మండల మాజీ జెడ్పిటిసి మహేష్,అర్బన్ మండల అధ్యక్షులు తుమ్మ గంగాధర్,మాజీ ఎంపిటిసి స్వప్న శ్రీనివాస్,రూరల్ మండల నాయకులు పడిగేల గంగారెడ్డి,కమలాకర్ రావు,గంగారావు,తిరుపతి,పూదరి శ్రీనివాస్, బాలే చందు,మాజీ సర్పంచ్లు జాబితాపూర్,మోరపల్లి గ్రామ నాయకులు మండల నాయకులు తదిరులున్నారు.

## ప్రారంభమైన విశ్వకర్మ జయంతి ఉత్సవాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రంలో గాయత్రి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వేద విద్యా సామ్రాట్ సత్యచారి, విశ్వబ్రాహ్మణ పురోహితులు భాస్కరచారి, తిరుపతిచారిల పౌరోహిత్యంలో కట్టెతో తయారు చేపించిన విశ్వకర్మ స్వామి వారి విగ్రహ స్థాపన పంచావిమ్మతి ప్రధాన కలశ స్థాపన గణపతి పూజ, విశ్వకర్మ ప్రవేశ్వర విగ్రహ స్థాపన, అగ్ని ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు. ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని సెప్టెంబర్ 17న స్వామి వారి విగ్రహాన్ని గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించి సంఘ భవనంలో ఉంచడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. గాయత్రి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కోటి భూమయ్యాచారి, ఎదులాపురం లక్ష్మణచారి, చింతల సత్యనారాయణ, పోలుకల రాజగణేష్, వెంకటస్వామి, వంశీకృష్ణ, రాగి ప్రసాద్, మారుపాక రాజన్న, నిరంజన్, గోపికృష్ణ, సజ్జనపు శ్రీనివాస్, తాడూరి సత్యనారాయణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులకు ఘనంగా సన్మానం

భీమారం,ప్రభాతవార్త :
భీమారం మండల కేంద్రంలోని బిసి కాలనీలో ప్రైమరీ స్కూల్లో గత 9 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు సంపత్‌కుమార్ ఇటీవలే బదిలీపై కరీంనగర్ వెళ్లగా బిసి కాలనీలోని లయన్స్ యూత్‌సభ్యులు సంపత్‌కుమార్‌ని అలాగే భీమారం మండల కేంద్రానికి చెందిన లైన్‌మెన్ జెఎల్ఎం నుండి ఎఎల్ఎంగా పదోన్నతి పొందిన సందర్భంగా వారి సేవలను గుర్తించి లయన్స్ యూత్ వినాయక మండపం వద్ద వారిని సాల్వా, మెమోంటోతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాజు, మాజీ వార్డు మెంబర్ బక్కూరి నరేష్, ఎండి రాజబోస్, యువ నాయకులు చెక్కపల్లి రఘు, లయన్స్ యూత్ అధ్యక్షుడు దామోరా పరమేష్, తునికి గంగనర్సయ్య, దాసరి నాగరాజు, పల్లి అజయ్, ఫోటో స్టూడియో రఘు, ఆకునూరి శివ, చెన్నవేణి రంజిత్, పల్లి మనోజ్, గుండేటి సంపత్, ముదురకొల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త

## ఎంఈవో పోస్టులు భర్తీ చేయాలి

- తపస్ జిల్లా అధ్యక్షుడు దేవయ్య

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రాష్ట్రంలో దీర్ఘకాలికంగా ఖాళీగా ఉన్న మండల విద్యాధికారుల పోస్టులను ప్రమోషన్ల ద్వారా వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్‌జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య కోరారు. శుక్రవారం జగిత్యాల అర్బన్ మండలంలోని పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులచే తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయసంఘం సభ్యత్వ నమోదు చేయించిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మండల విద్యాధికార పోస్టులు డిప్యూటీ ఈవో జూనియర్ లెక్చరల్ పోస్టులు డైట్ లెక్చరర్లు కూడా భర్తీ చేయాలని పేర్కొన్నారు. 5 డిఎలు ఇప్పటికే పెండింగ్‌లో ఉన్నాయని, పేరివిజన్ కమిటీ రిపోర్ట్ తెప్పించి ఉపాధ్యాయులకు పేస్కేల్ పెంచాలని, 317 జీవో పంపాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రదానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేసి బిఈడి, డిఎడ్ చేసిన సెకండరీ గ్రేడ్ వారితో కామన్ సీనియారిటీతో భర్తీ చేయాలని తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని, మోడల్ స్కూల్‌లకు బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాద్యులు ప్రవీణ్‌రావు, సురేందర్, అర్బన్ మండల అధ్యక్షుడు రాజేంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక సహాకార సంఘం పాలకవర్గ సమావేశం

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల బీర్‌పూర్ ప్రాథమిక సహకార సంఘ పాలకవర్గ సమావేశం ముప్పాల రామచంద్రరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం పరిధిలోని సభ్యులకు రుణమాఫీ 4 కోట్ల 71 లక్ష రాగా ఈరోజు వరకు 4 కోట్ల 66 లక్షలు పంపిణీ చేయడం జరిగిందని, కెడిసిసి బ్యాంకు వారి ద్వారా నూతన సభ్యులకు 50 లక్షల రూపాయలు రుణం, సంఘం పరిధిలో నూతన సభ్యులకు 35 మందికి నూతన రుణాలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్, సంఘం పాలకవర్గ సభ్యులు మందాటి సాగర్, సంఘం ఉపాధ్యాక్షులు వురడి కొమురెల్లి, సంఘ పాలకవర్గ సభ్యులు, సహాకార సంఘం సిఈవో తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టులో తలానీలాల టెండర్ మరోసారి వాయిదా

మల్యాల,ప్రభాతవార్త :
ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి దేవస్థానంకు చెందిన తలనీలాల పోగు చేసుకునే కాంట్రాక్టు హక్కులు పొందుటకై శుక్రవారం రాష్ట్ర దేవాలయ శాఖ కమీషనర్ కార్యాలయంలోని ధ్యాన మందిరంలో నిర్వహించిన టెండర్ మళ్లీ వాయిదా పడింది. ఇట్టి టెండర్లు పది మంది టెండర్ దారులు పాల్గొనగా ఒక కోటి 68 లక్షలు టెండర్ పలకగా సరైన పాట రానుందన వాయిదా వేసినట్లు తిరిగి టెండర్ వేలాన్ని ఈనెల 30న నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# విషజ్వరాల నియంత్రణకు జిల్లా వైద్యాధికారులు పల్లెబాట పట్టాలి

మెట్‌పల్లి అర్బన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :



చిన్న,పెద్ద తేడా లేకుండా యువకులు, వృద్దులు కీళ్ల ఒంటినొప్పులతో తీవ్రంగా బాధపడుతున్నారని, నియోజకవర్గంలోని 4 మండలాల ప్రజలు వైరల్ జ్వరాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పట్టణ పార్టీ సీనియర్ నాయకులు హనుమండ్ల యాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వైద్యాధికారులు గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పరిస్థితి తీవ్రతను పరిగణలోకి తీసుకొని ప్రజలను పరీక్షించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎప్పటికప్పుడు ఇంటింటి సర్వేనిర్వహించి రోగులకు మందులు అందజేసి నివారణ చర్యలపై అవగాహన పెంపొందించాలని, వీధులలో నీరు నిలువ లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ దోమల నివారణకు తగు చర్యలు చేపట్టాలని జిల్లా వైద్యాధికారులను కోరారు. ఈ సమావేశంలో పట్టణ వార్డు కౌన్సిలర్ యామ రాజయ్య, నాయకులు సంగు గంగాధర్, పొన్నాల ఎల్లేష్, అంబటి హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

# మండల స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న మండల స్థాయి పోటీల్లో మండలంలోని వర్షకొండ గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనపరిచారు. అండర్ 17 ఖోఖో పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. అండర్ 14 వాలీబాల్ విభాగంలో ప్రథమ బహుమతి దక్కించుకున్నారు. అండర్ 14 ఖోఖోలో ద్వితీయ స్థానం నిలిచి సిల్వర్ మెడల్‌ను సాధించుకున్నారు. విద్యార్థులను పిఇటి అశోక్‌ను ప్రధానోపాధ్యాయులు రాజేందర్ అభినందించారు. విద్యార్థులు సాధించిన ప్రతిభను కొనియాడుతూ మాజీ ఎంపిటిసి పొనకంటి వెంకట్ అభినందించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వెంకట్



సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఆవుల లావణ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకునికి ఘనంగా అభిషేకం

మెట్‌పల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :



ఆర్యవైశ్య సంఘం మెట్పల్లి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ రోజు చక్కర అభిషేకము, సువర్ణ పుష్పాభిషేకం వినాయకునికి ఇష్టమైన 21 రకాల ఆకులతో బిల్వార్చన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకునికి మొక్కులు చెల్లించారు. కార్యక్రమాలు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి గారు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు, చాద చందు, పుల్లూరి జగదీశ్వర్, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, దేవాయలం అధ్యక్షులు చాద సురేష్, దొంతుల లక్ష్మీనారాయణ, కొత్త నవీన్, ఎలగందుల అజయ్, చిట్టిమిల్లి శ్రీనివాస్, బండారి గోపి, దొంతుల సంతోష్ పాల్గొన్నారు.

## వెండి వినాయకుడికి పంచామృతాలతో అభిషేకం

మెట్‌పల్లి అర్బన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :



ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఏడవ రోజు నవరాత్రి ఉత్సవం సందర్భంగా పంచామృతాభిషేకంతో వెండి వినాయకునికి అభిషేకం మరియు కనకాభిషేకం చేయడం జరిగింది. జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ యాదవ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

మల్లాపూర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామంలో శ్రీకృష్ణ యాదవ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం రోజున అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అభిషేక అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లు సంతోష్, మాజీ ఎంపిటీసీ మంజుల లక్ష్మారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మల్లారపు వేణు, తోట్ల శంకర్, కడ కొమురయ్య, బైర సంత మల్లయ్య, యూత్ సభ్యులు అందరు గ్రామ ప్రజలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## రెడ్డీస్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

మల్లాపూర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :



కొత్తధాం రాజ్‌పల్లి గ్రామంలో రెడ్డీస్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం రోజున గణపతి వద్ద కుంకుమ పూజా అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. స్వామీ వారికి అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. టిపిసిసి డెలిగేట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్‌రావు గణపతిని సందర్శించి ప్రత్యేక పూజ చేశారు. గణపతిని సందర్శించిన సుజిత్‌రావుని రెడ్డీస్ యూత్ సభ్యులు సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపిపి సరోజన ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్ సరిత కమలాకర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, రెడ్డీస్ యూత్ సభ్యులు దినేష్, కిషోర్, శ్రీనివాస్, శేఖర్, నరేష్, వినోద్, రాం చందర్, జగదీష్, వెంకటరెడ్డి, మహేష్, స్వామి, మణి, అజయ్, మారుతి, నాగరాజ్, అనిరుధ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా హింది బాషా జాతీయ దినోత్సవం

పెగడపల్లి- ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హింది భాషా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాసాలు, ఆటల పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు లలిత మాట్లాడుతూ హింది బాష ప్రాధన్యాతను విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లచ్చయ్య, మాధవి, మంజుల, భార్గవి, శంకరయ్య, లక్ష్మణ్, శ్రీధర్, సంజీవరెడ్డి, శ్రావణ్‌కుమార్, విజయ్, పరమేశ్వర్, శ్రీనివాస్, వేణుగోపాల్, రమేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి స్పందన

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :



లయన్స్ క్లబ్ ఇబ్రహీంపట్నం ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డాక్టర్ భాస్కర్ మాడేకర్ చారిటబుల్ ఐ హాస్పిటల్ రేకుర్తి ఛైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ ఛైర్మన్ చిదుర సురేష్ సహకారంతో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని తహశీల్దార్ ప్రసాద్, ఎంపిడిఓ చంద్రశేఖర్, క్లబ్ అధ్యక్షుడు శాంత భూషణ్‌లతో కలిసి ప్రారంభించారు. రేకుర్తి వైద్యులు ప్రభాకర్ 146 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 43 మందిని ఆపరేషన్‌కి ప్రత్యేక బస్‌లో రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ బొనగిరి భూమేష్, ట్రెజరీ మార భువన్న, మాజీ అధ్యక్షులు నేమూరి సత్యనారాయణ, ఏలేటి చిన్నారెడ్డి, నోముల రంజిత్ రెడ్డి, సభ్యులు అలిశెట్టి మోహన్, నాంపల్లి రమేష్, రెబ్బాటి రాజశేఖర్, గడ్డం శేఖర్, కుర్మ గంగాధర్, జింక శ్రీనివాస్ వైద్య సిబ్బంది శారద, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ వెంటనే చేయాలి

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :



ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి చెక్కులు వచ్చి సుమారు దాదాపు 40 రోజులు అవుతున్న వాటి పంపిణీలో జాప్యం ఎందుకు చేస్తున్నారని, వెంటనే లబ్దిదారులకు అందించాలని మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతు ఇబ్రహీంపట్నం మండలంలోని వివిధ గ్రామాలకు కళ్యాణలక్ష్మి చెక్కులు వచ్చాయని చెక్కులు వచ్చి సుమారు 40 రోజులు అవుతున్న పంపిణీకి నోచుకోవడం లేదని వివరించారు. వచ్చిన చెక్కులు వెంటనే లబ్దిదారులకు పంపిణీ చేస్తే వారి అవసరతలకు చేయూతగా ఉంటుందని ఆయన అన్నారు. మంజూరు అయిన చెక్కులను స్థానికంగా పంపిణీ చేయకపోవడం సరైన పద్దతి కాదని. వెంటనే చెక్కులను పంపిణీ చేసి లబ్దిదారుల అవసరతలను తీర్చాలని కోరారు. వచ్చిన చెక్కులు ఆలస్యం చేసి లబ్దిదారులను ఇబ్బందులు పెట్టడం ఎంతవరకు సమంజసంఅని అన్నారు.

# ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళాపదర్శన

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః

ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని సాంస్కృతిక సారథి శ్రీధర్ రెడ్డి అన్నారు. శాంతినగర్ చౌరస్తాలో తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సంస్కృతిక సారధి అధ్వర్యంలో కళాజాత పదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్, అరోగ్య శ్రీ పెంపు, మహిళ లక్ష్మి పథకాలను ప్రభుత్వం అందించడం జరుగుతుందని అన్నారు. ప్రాణ వాయువును అందించే పచ్చని చేట్లను పెంచాలని అన్నారు. వానకాలంలో వచ్చే వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాముల రామంచంద్రం, గడ్డం శ్రీనివాస్, గణేష్


కళాకారాలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు ముందస్తు అరెస్టు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః

హైదరాబాద్‌లోని పార్టీ విస్తృత స్థాయి సమావేశంకు వెళ్తుతున్న బిఆర్ఎస్ నాయకులను శుక్రవారం ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అక్రమ అరెస్టు నిర్బందాలపై హౌస్ అరెస్టులు తీవ్ర అసహనాన్ని వ్యక్త చేశారు. వ్యక్తం చేస్తూ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న పార్టీకి సమావేశాలను నిర్వహించే స్వేచ్ఛ రాష్ట్రంలో లేకుండా పోయిందని అన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రభుత్వ వైపల్యాల ఎత్తి చూపుతూ బిఆర్ఎస్ పార్టీలో క్రీయాశీలికమైన నాయకుడిగా వ్యవహరిస్తుడాని ప్రభుత్వం ఓర్వలేక పొతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బోల్లి రాంమోహన్, బిఆర్ఎస్ అధ్యక్షుడు జిందం చక్రపాణి, శ్రీనివాస్, ఎల్లయ్య, పూర్ణచందర్, సందీప్, దిడ్డి రాజు, మాన్య రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పాకల శంకర్ ఘనంగా సన్మానం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః



పట్టణంలోని కుసుమ రామయ్య పాఠశాలలో ని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పాకాల శంకర్‌కు పురస్కారం గ్రహితకు పట్టణ న్యూస్ పేపర్ డిస్ట్రిబుటర్ అసోసియేషన్ రవీందర్ అధ్వర్యలో శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడెపు రవీందర్, రాజేంద్రప్రసాద్, పోచంపల్లి రాజు బాలకృష్ణ, బైరి దేవదాస్, కార్యవర్గ సభ్యులు రాగుల వేణుగోపాల్, మహేందర్, దేవత ప్రభాకర్, కుమ్మరి మల్లేశం, శ్రీనివాస్, సమ్మయ్య, రాములు, నసిరుద్దీన్, లక్ష్మినారయణ, సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

## మిత్రసేన ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**- అన్నదానంలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లె గ్రామంలో మిత్రసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద కాంగ్రెస్ నేత మందాటి తిరుపతి యాదవ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ సుధాకర్‌తోపాటు కాంగ్రెస్ నాయకులు తిరుపతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ బాగుండాలని వేడుకున్నారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ సుధాకర్‌ను మిత్రసేనా యూత్ సభ్యులు తిరుపతి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ సత్తు శ్రీనివాస్ రెడ్డి, మిత్ర సేన యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులున్నారు.

## వినాయకుని సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోనరావుపేట, ప్రభాతవార్త:



కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వినాయకుని సేవలో పాల్గొన్నారు. స్థానిక ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుని దర్శించుకోని, ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వినాయకుని అనుగ్రహంతో పాడి పంటలు, ప్రజలు సుఖ సాంతులతో చల్లంగా ఉండాలని అన్నారు. అయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



చైతన్య యూత్ అసోసియేషన్ మండెపల్లిలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ డి.సుధాకర్ హాజరయ్యారు. అనంతరం యూత్ సభ్యులు శాలువాతో చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గణప శివజ్యోతి, మాజీ ఎంపిటిసి బుస్స స్వప్న లింగం, యూత్ సభ్యులు, అధ్యక్షులు గజాబింకర్ రాజేష్, ఉపాధ్యక్షుడు పెద్ది పరశురాములు, జనరల్ సెక్రటరీ గాధగోని సాగర్, క్యాషియర్ సత్తు మహిపాల్, పెద్ది రాజు, నెబూరి శ్రవణ్, వంశీకృష్ణ, నెబూరి రాము, నెబూరి శ్రావణ్, పెద్ది పరశు రాములు, సాగర్, రాము, రఘు, తేజ తదితరులున్నారు.




## బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్ట్


రుద్రంగి, ప్రభాతవార్త.



రుద్రంగి మండల బిఆర్ఎస్ నాయకులను పోలీసులు శుక్రవారం ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకులు గురువారం చేసిన దాడికి నిరసనగా హైదరాబాద్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ధర్నా పిలుపు మేరకు రుద్రంగి మండలంలోని బిఆర్ఎస్ నాయకులను తెల్లవారుజామున ముందస్తుగా అరెస్ట్ చేయడం సరికాదని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు గంగం మహేష్, పీసరి భూమయ్య, మంచె రాజేశం, మాడిశెట్టి ఆనందం, చెప్యాల గణేష్ తదితరులున్నారు.

## బొజ్జ గణపయ్యకు 108 రకాల నైవేద్యాలు

రుద్రంగి, ప్రభాతవార్త.



రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన మట్టి గణనాథునికి ఉపాధ్యాయినీలు శుక్రవారం 108 రకాల నైవేద్యాలను ప్రసాదంగా సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. గణేష్ నవరాత్రుత్సవాల్లో భాగంగా పర్యావరణంపై పిల్లలకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మట్టి గణనాథున్ని నెలకొల్పి పూజలు చేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ హరినాథాజు తెలిపారు. బొజ్జ గణపయ్య ఆశీస్సులతో విద్యార్థులకు మంచి విద్యా బుద్ధులు ప్రసాదించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, పాఠశాల డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగ నర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు రేడియం స్టాపర్ ఏర్పాటు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం జిల్లెల ఎక్స్ రోడ్డు వద్ద హెచ్చరిక బోర్డు లేకపోవడంతో సిరిసిల్ల నుంచి హైదరాబాద్ వెళ్తున్నటువంటి వాహనాలు డివైడర్‌ను ఢీకొట్టి ప్రమాదాల బారీన పడే అవకాశం ఉందని గుర్తించిన తంగళ్ళపల్లి ఎస్ఐ డి.సుధాకర్ ప్రమాదాల నివారణకు విలేజ్ పోలీస్ అధికారికి సుధాకర్‌కు సూచించగా, ప్రజల సహకారంతో విలేజ్ పోలీస్ అధికారి సుధాకర్ హెచ్చరిక కోసం రేడియం స్టిక్కర్ బోర్డును శుక్రవారం ఏర్పాటు చేయించారు. దీని మూలంగా రోడ్డు ప్రమాదాలు నివారించబడుతాయని, ప్రమాదాల నివారణ కోసం పోలీసులు తీసుకున్న చర్యల పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.



# అక్రమ కలప నిల్వల పై దాడులు

**- కోనరావుపేట-నిజామాబాద్ గ్రామాల్లో అటవీశాఖ అధికారుల దాడులు**

**- మాజీ ఎంపీటీసీతో పాటు మరో ముగ్గురి ఇండ్లలో సోదాలు**

**- విలువైనా కలప దుంగలు,ఫర్నీచర్ స్వాధీనం**

**- దూగోడ మిషన్లు రేంజ్ ఆఫీస్‌లకు తరలింపు**

**- రెండు రోజుల పాటు కొనసాగిన దాడులు**

**- అధికారులను చూసి పరారీలో కలప వ్యాపారులు**

**- దాడుల్లో సిరిసిల్ల-వేములవాడ రేంజ్ అధికారులు,సిబ్బంది**



**కోనరావుపేట,ప్రభాతవార్త:** అటవీ ప్రాంతం నుంచి చెట్లను నరికివేస్తూ దూగోడ మిషన్ల కేంద్రాలకు తరలించి, వాటిని ఫర్నీచర్‌గా తయారు చేసి పట్టణాలకు విక్రయిస్తున్న వ్యాపారుల ఇండ్ల పై అటవీశాఖ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. రెండు రోజుల పాటు కొనసాగిన ఈ దాడుల్లో విలువైనా టేకు కలప,ఫర్నీచర్‌తో పాటు దూగోడ మిషన్లను స్వాధీనం చేసుకున్నారు. సిరిసిల్ల-వేములవాడ రేంజ్ ఆఫీసర్లు సంయుక్తగా కోనరావుపేటతో పాటు నిజామాబాద్ గ్రామాల్లో దాడులు నిర్వహించడంతో కలప వ్యాపారులు పరారయ్యారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజన్న సిరిసిల్ల జిల్లా డీఎఫ్‌వో బాలమణి ఆదేశాల మేరకు రెండు రేంజ్‌ల పరిధిలో గల గ్రామాల్లోని దూగోడ మిషన్ల కేంద్రాల పై దాడులు నిర్వహించారు. కోనరావుపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ దేవరకొండ చారీ ఇంట్లో దూగోడ మిషన్‌తో పాటు రూ.7 వేల 500 వందల విలువ గల కలప లభించగా, శ్రీనివాస్‌కు చెందిన ఇంట్లో రూ.4 వేల 500 వందల విలువగల కలపతో పాటు దూగోడ మిషన్లను స్వాధీనం చేసుకోని,కేసులు నమోదు చేశారు.అలాగే నిజామాబాద్ గ్రామానికి చెందిన బూరుగుపల్లి రాజు,బూరుగుపల్లి కిషన్ ఇండ్లలో దాడులు చేయగా, రూ.27 వేల విలువ గల టేకు దుంగలతో పాటు దూగోడ మిషన్లు స్వాధీనం చేసుకోని కేసులు నమోదు చేశారు.అంతేకాకుండా దాడులు చేస్తున్నారిన తెలుసుకున్న మిగితా కలప వ్యాపారులు ఇండ్లకు తాళాలు వేసి పరారయ్యారు. కొంత కాలంగా నిజామాబాద్,ధర్మారం,శివంగాలపల్లి,ఎగ్లాస్‌పూర్,నిమ్మపల్లి,వట్టిమల్ల,మరి మడ్ల గ్రామాల్లోని అటవీ ప్రాంతంలో చెట్లను నరికివేస్తూ, ఆ కలపతో ఫర్నిచర్‌లుగా తయారు చేసుకుంటూ వివిధ ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో అటవీ ప్రాంతమంతా ఎడారిని తలపిస్తుంది. అటవీ ప్రాంతాన్ని కాపాడేందుకు ప్రత్యేక దృష్టి సారించిన అటవీశాఖ అధికారులు సంయుక్తంగా దాడులు చేయడంతో కలప వ్యాపారుల గుండెల్లో గుబులు మొదలైంది. మండలంలోని మరిన్ని గ్రామాల్లో పోలీసుల సహకారంతో దాడులు నిర్వహించి, అక్రమంగా,అనుమతి లేకుండా నిర్వహిస్తున్న దూగుడో మిసన్ల కేంద్రాలతో పాటు కలప వ్యాపారులను కట్టడి చేయాలని పారెస్ట్ ప్రాంతాల ప్రజలు అధికారులను కోరుతున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అటవీ సందను కాపాడేందుకు ప్రజల సహకారం పూర్తిగా ఉండాలనీ, ఎవరైనా అటవీ సంపదను కొల్లగొట్టే ప్రయత్నం చేసిన,జంతువులను వేటాడిన,అటవీ భూమిని అక్రమించిన వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ దాడుల్లో సిరిసిల్ల రేంజ్ ఆఫీసర్ కల్పనాదేవి, వేములవాడ రేంజ్ ఆఫీసర్ ఖలీలోద్దీన్,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు మోహన్‌లాల్, శ్రీనివాస్,భూలక్ష్మి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, ఫారెస్ట్ గార్డులు పాల్గొన్నారు.

# నృసింహాలయాన్ని దర్శించుకున్న ప్రభుత్వ విప్



**ధర్మపురి,ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీలక్ష్మినరసింహస్వామి ఆలయాన్ని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం దర్శించుకున్నారు. సందర్భంగా అర్చకులు వేద పండితులు దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి శేష వస్త్రాన్ని ఆయనకు అందించారు.దేవస్థానం అధికారులు స్వామివారి ప్రసాదాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన వెంట కాంగ్రెస్‌పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్,జక్కు రవీంధర్, సీపతి, సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో బిఆర్ఎస్ నేతల అరాచకం

**మహిళలను అవమానిస్తే నోరుమెదపరా?**

**ఆంధ్రసెటిలర్స్‌కి, మహిళలకు క్షమాపణ చెప్పాలి**

**ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని కట్టడి చేయకుంటే ప్రజాగ్రహమే**

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



**మానకొండూర్, ప్రభాతవార్త :** తెలంగాణ సెంటిమెంట్‌ను రాజేసి రాష్ట్రంలో బిఆర్ఎస్ నేతలు అరాచకం సృష్టించేందకు ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం ఒప్రకటన ద్వారా విమర్శించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య చోటుచేసుకున్న వివాదమే ఇందుకు నిదర్శనమని ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొన్నారు. పదేళ్లుగా ఆంధ్రా,తెలంగాణ ప్రజల మధ్య ఎలాంటి గొడవలు లేవని, ప్రశాంతంగా కలిసిమెలిసి జీవనం సాగిస్తున్న తరుణంలో ఇప్పుడు బిఆర్ఎస్ నాయకులను ఇరుప్రాంతాల మధ్య వైషమ్యాలు సృష్టిస్తున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణలో మళ్లీ వైషమ్యాలు సృష్టించేందుకు కౌశిక్‌రెడ్డిని బిఆర్ఎస్ అధిష్టానం పావుగా వాడుకుంటుందని, మహిళలను కించపరిచేలా మాట్లాడుతున్న, అరాచకాలకు పాల్పడుతున్న కౌశిక్‌రెడ్డిపై ఆపార్టీ అధిష్టానం లేశమాత్రపు చర్యలు కూడా తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు చీర, గాజులు పంపుతానంటూ కౌశిక్‌రెడ్డి ముమ్మాటికీ మహిళలను అవమానించడం పాడికి పరిపాటిగా మారిందని విమర్శించారు. గతంలోను మాజీ గవర్నను కించపరిచేలా మట్లాడారని డాక్టర్ కవ్వంపల్లి గుర్తుచేశారు. కౌశిక్‌రెడ్డి అరాచకవాదిగా మారిపోయాడని, ఆయన ఆగడాలు రోజురోజుకు పెచ్చుమీరిపోతున్న కేసీఆర్ కుటుంబం కానీ, గులాబీ నాయకులు ఎందుకు కట్టడిచేయలేకపోతున్నారని ప్రశ్నించారు. అసెంబ్లీలో సబితాఇంద్రారెడ్డిపై సీఎం చేసిన వ్యాఖ్యకు అనర్థవంతమైన రగడ చేసిన బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఎందుకు మాట్లాడడం లేదని ఆయన నిలదీశారు. ముఖ్యంగా మహిళలను అవమానపర్చేలా కౌశిక్‌రెడ్డి చేస్తున్న అభ్యంతకర వ్యాఖ్యలపై కల్వకుంట్ల కవిత ఎందుకు స్పందించడం లేదని, ఆమె మౌనం వెనుక అనంతరార్థమేమిటని డాక్టర్ కవ్వంపల్లి సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైన గులాబీ నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలని, అదేవిధంగా కౌశిక్‌ను కట్టడి చేయకుంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని డాక్టర్ కవ్వంపల్లి హెచ్చరించారు.

# మానాలలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**- పాల్గొని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎస్పీ అఖిల్ మహాజన్**

**రుద్రంగి, ప్రభాతవార్త:** రుద్రంగి మండలం మానాలలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఆరోగ్య శాఖ, అశ్విని ఆసుపత్రి, రేనె ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాష్ట్ర యూనియన్ కో ఆపరేటీవ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరై ప్రారంభించారు. ఉచిత మెగా వైద్య శిబిరానికి రుద్రంగి చుట్టూ పక్కల గ్రామాల ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 800 మందికి ఈ సందర్భంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమని అన్నారు. శాంతి భద్రతలతోపాటు వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. త్వరలో రుద్రంగి మండల ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి అందుబాటులోకి తీసుకు రావడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఉచిత వైద్యం, విద్య అనే లక్ష్యంతో ముందుకు సాగుతుందని తెలిపారు. అనంతరం రాష్ట్ర యూనియన్ కో ఆపరేటీవ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల ప్రాంతం అయిన మానాల చుట్టూ పక్కల ప్రజల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల పోలీసు శాఖను అభినందించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడుతూ మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, వ్యవసనాలకు దూరంగా ఉండి, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్‌లో మీ కోసం కార్యక్రమంలో భాగంగా మానాల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గ్రామాల్లో యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, పిల్లల నడవడిక తల్లిదండ్రులు ఎల్లప్పుడూ గమనిస్తూ ఉండాలని అన్నారు. ప్రజల భద్రత కోసమే కాకుండా సంక్షేమం కోసం కూడా పోలీసు శాఖ పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్ఓ వసంత రావు, ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి, వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య, సిఐలు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఎస్ఐలు, డాక్టర్లున్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**సీనియారిటీ ప్రకారం పదోన్నతులు కల్పించాలి**

**ఎమ్మెల్సీకి వినతిపత్రం అందించిన ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం కింద రాష్ట్రంలో సుమారు 7600 మంది క్షేత్ర సహాయకులున్నారని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పేస్కేల్ వర్తింపజేయాలని ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు గడ్డం రమేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి వినతిపత్రం అందించారు.రమేష్ మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా ఫీల్డ్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న గత బిఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయానికి గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మానిఫెస్టోలో పొందుపరిచిన విధంగా మాకు ఉద్యోగ భద్రత కల్పించి,కనీస వేతనాలు చెల్లించాలని గ్రామంలోని ప్రతి కుటుంబంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉన్నామని గ్రామ రెవెన్యూ కార్యదర్శిగా అదనపు బాద్యతలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.గత ప్రభుత్వం కక్షపూరితంగా తీసుకొచ్చిన 4779 సర్క్యులర్‌ను రద్దు చేయాలని కోరారు.ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మాకు న్యాయం చేయాలని ఎమ్మెల్సీకి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో రమేష్‌తో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లు పొన్నం రాజు,కొలపాక రాజు,శంకర్,బాలు,మల్లేశం,తదితరులు ఉన్నారు.

# ఘనంగా కుంకుమ పూజలు

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** తిమ్మాపూర్ మండలంలోని అలుగునూర్ గ్రామంలో ఘనంగా మానేరు యూత్ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కుంకుమ పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



# అల్ఫోర్స్‌లో శ్రీ మహాలక్ష్మి, కుంకుమ పూజ

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యా సంస్థల కేంద్ర కార్యాలయంలో శ్రీ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం శ్రీ మహాలక్ష్మీ, కుంకుమ పూజను వేదమంత్రాల మధ్య శ్రీ మహాలక్ష్మి మాతకు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీ మహాలక్ష్మీ పూజను ఆచరించడం వలన సకల శుభాలు కలుగుతాయని, లోకం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా వేదబ్రహ్మణుల సలహాలు, సూచనలు పాటిస్తూ నవరాత్రుల్లో స్వామివారికి ప్రీతికరమైన పూజలను చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో నియమనిభంధనలు పాటించి ముక్తికి మార్గాన్ని పొందాలని కోరారు. నవరాత్రోత్సవాల సందర్భంగా వివిధ క్యాంపస్‌లలో వివిధ రోజుల్లో వివిధ పూజ కార్యక్రమాలను చేస్తున్నామని తెలిపారు. ధర్మాన్ని పాటిస్తూ, దయతో మెదులుతూ ఆ దేవుని ఆశీస్సులను పుష్కలంగా పొందాలని కోరారు. కుంకుమ పూజలో భాగంగా ఉపాధ్యాయురాళ్ళు దేవిశ్లోకాలను పఠించి భక్తి



భావాన్ని, ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించారు. ఈ కార్యక్రమంలో వివిధ క్యాంపస్‌లకు చెందిన ప్రిన్సిపాల్, సుమారు 200 మంది సవాసినిలు అధిక సంఖ్యలో సామూహికంగా నిర్వహించారు. పూజానంతరం తీర్థప్రసాదాలను వితరణ చేసి అన్నదానం చేశారు.

# రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు పారమిత విద్యార్థి ఎంపిక

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఈనెల 14, 15వ తేదీలలో తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హన్మకొండలోని జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరగనున్న 38వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అండర్ -14(బాలుర) హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు కరీంనగర్ పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి సిహెచ్.సంజయ్ ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హన్మంతరావు తెలిపారు. ఇటీవల కరీంనగర్ జిల్లాలోని రామడుగు మండలంలో జరిగిన జిల్లాస్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సంజయ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వియుఎం



ప్రసాద్, వినోద్ రావు, రమణ, హన్మంతరావు, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, సమన్వయ కర్తలు రబీంద్ర పాత్రో, భవాని, సరిత, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలబాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్,ప్రభాతవార్త:** బాలబాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని ఫిలిం భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన కౌమార విద్య అవగాహన కార్యక్రమాన్ని కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కౌమార దశలో విద్యార్థులు సన్మార్గంలో నడవాలని, సమాజ ధోరణి తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.



హాజరైన ప్రతి విద్యార్థి వారి పాఠశాల విద్యార్థులందరికీ అవగాహన కల్పించాలన్నారు. సాంఘిక అసమానత్వాన్ని వీడాలని సూచించారు. సమాజంలో జీవించే హక్కు అందరికీ ఉందని, వ్యాధిగ్రస్తుల పట్ల మానవత్వం చాటాలని పేర్కొన్నారు. యవ్వన దశలో విద్యార్థులు చెడు మార్గాల్లో వెళ్లకూడదని సూచించారు. నేర్చుకోవాలననే



తపన ఉంటే ఏదైనా సాధ్యమేనని తెలిపారు. భాష అనేది ఒక మాధ్యమం మాత్రమేనని, జ్ఞానానికి, భాషకు సంబంధం లేదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివేవారు ఎక్కువ జ్ఞానాన్ని సంపాదిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, డిజిసిఓ కృపారాణి తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మరణం యావత్ కమ్యూనిస్ట్ పార్టీకి తీరని లోటు

**- హైడ్రా కమిషన్ అందరికీ వర్తించాలి**

**- భూమిలేని నిరుపేదలకు చెరువులలో ఇల్లు నిర్మించుకుంటే వారికి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలి**

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** సీతారాం ఏచూరి మరణం యావత్ కమ్యూనిస్ట్ పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పెద్దబొంకూర్ గ్రామానికి చెందిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేని శంకర్ తండ్రి కలవేని సమ్మయ్య ఇటీవల పరమపదించగా, దశ దిన కర్మకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు హాజరై వారి చిత్ర పటానికి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం కూనంనేని సాంబశివ రావు విలేకరులతో మాట్లాడుతూ సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారామయ్య ఏచూరి కన్నుమూయగా, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. కమ్యూనిస్ట్ వామపక్ష ఐక్యతను ఒకతాటిపైకి తీసుకు వచ్చిన గొప్ప వ్యక్తి సీతారాం ఏచూరని అన్నారు. హైడ్రా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడానికి మొట్టమొదటిగా ఈ ప్రభుత్వానికి కమ్యూనిస్ట్ పార్టీ మద్ధతు పలికిందని, నాలాలు, చెరువులలో, కుంటలలో కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జాలు చేసి అపార్ట్‌మెంట్‌లు, పెద్ద పెద్ద విల్లాలు కట్టడం వల్లనే ఈ రోజు హైదరాబాద్‌లో వర్షాలు కురిసినప్పుడల్లా ఇండ్లు, రోడ్లు, నాలాలు జలదిగ్భంధమై ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. హైడ్రా అందరికీ వర్తించాలని, ఆ స్థలాల్లో ఇండ్లు కట్టుకున్న పేద ప్రజలకు ప్రత్యామ్నాయం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, మర్రి వెంకటస్వామి, పెద్దపల్లి సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, గౌతం గోవర్ధన్, కొయ్యడ సృజన్ కుమార్, మునీర్, వీరభద్రం, సమ్మయ్య, ఆరెపల్లి మానస్, కుమార్, చంద్రగిరి ఉదయ్ కుమార్, కల్లెపల్లి నవీన్ తదితరులున్నారు.






# ఎమ్మెల్యే పాడి కౌశిక్ వ్యవహారశైలి మార్చుకోవాలి

**- ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి క్షమాపణ చెప్పాలి**

**- కాంగ్రెస్ నాయకుడు వెలిచాల రాజేందర్ రావు**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** బతకడానికి వచ్చినవ్ నీవేంది అంటూ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని కించపరిచిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు డిమాండ్ చేశారు. గురువారం కరీంనగర్‌లో వెలిచాల రాజేందర్ రావు విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే అరికెపుడి గాంధీపై పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత



వ్యాఖ్యలకు కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాడి కౌశిక్ నీ రౌడియజం, నీ దగ్గర పెట్టుకోవాలని, ఖబర్దార్, ఎవరిని పడితే వారిపై పిచ్చి కూతలు కూస్తే నీ అంతు చూస్తామని హెచ్చరించారు. ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ప్రారంభం



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** తెలంగాణ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి శుక్రవారం కొత్తపల్లిలో క్యాంప్ ఆఫీసును వేదమంత్రాల మధ్య, బ్రాహ్మణోత్తములచే ఆశీర్వాదాలు అందుకొని, తల్లిదండ్రుల, విద్యాసంస్థల యాజమాన్యాలు, అభిమానుల, శ్రేయోభిలాషుల నడుమ క్యాంప్ ఆఫీస్‌ను ఘనంగా ప్రారంభించారు. వివిఎస్ఆర్ మాట్లాడుతూ.. పట్టభద్రుల సంక్షేమానికి చేయూతనిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విఎన్ఆర్‌ని అత్యధిక మెజార్టీగా ఎమ్మెల్సీగా గెల్పిస్తామని పట్టభద్రులకు పిలుపునిచ్చారు.

# కరీంనగర్‌లో బీఆర్ఎస్ నాయకులు అరెస్ట్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో గురువారం జరిగిన ఎమ్మెల్యేల అక్రమ అరెస్ట్‌లకు నిరసనగా శుక్రవారం కరీంనగర్ నుంచి బీఆర్ఎస్ శ్రేణులు హైదరాబాద్ వెళ్లేందుకు సిద్ధం అయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు పార్టీ శ్రేణులను హైదరాబాద్‌కు వెళ్లకుండా అడ్డుకొని అరెస్ట్ చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు.

# గణనాథుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు**

**మానకొండూర్, ప్రభాతవార్త :** గణనాథుని ఆశీస్సులతో విఘ్నాలు తొలిగి ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు వేడుకున్నారు. శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలోని గొల్లవాడలో గణేష్ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన మండపంలో గణనాథున్ని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి. రామకృష్ణారావు దర్శించుకున్నారు. అనంతరం అన్నప్రసాధం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాళపల్లి శేఖర్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల మధు, నాయకులు కొమ్ము రవి, కొట్టె రఘు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, శెరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీల మధ్య వివాదం నేపథ్యంలో హుజురాబాద్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులను హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, వీణవంక, ఇల్లందకుంట మండలాలలోని బిఆర్ఎస్ నాయకులను శుక్రవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తన అనుచరులతో వెళ్లి దాడి చేయడంతో పాటు కౌశిక్‌రెడ్డి ఇంటిని ధ్వంసం చేయడంతో తీవ్ర ఉద్రిక్త వాతవరణం నెలకొన్నది విషయం విధితమే. ఈ నేపథ్యంలో మాజీ మంత్రులు హరీష్‌రావు, గంగుల కమలాకర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిలను అరెస్టు చేసి నిర్బందించిన పోలీసుల తీరును నిరసిస్తూ శుక్రవారం అరికెపూడి గాంధీ ఇంటికి వెళ్లి బిఆర్ఎస్ జెండా ఎగరవేసి తమ సత్తా ఎంటో చూపెడుతామని ప్రతి సవాల్ చేయడంతో హుజురాబాద్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హైద్రాబాద్‌కు తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్న తరుణంలో ముందస్తుగా పోలీసులు ఎక్కడికి అక్కడ అరెస్టులు చేసి స్టేషన్‌లో బంధించడం పలు విమర్శలకు దారి తీస్తుంది. అధికార పాఈర్ట నాయకులకు ఒకరకంగా ప్రతిపక్ష పార్టీల నాయకులకు మరో రకంగా పోలీసులు వ్యవహరిస్తున్న తీరును పలువురు మేధావులు తప్పు పడుతున్నారు. తాము వెళ్లడం లేదని ఇంట్లోనే ఉన్నామని కావాలని రాత్రి వేళలో సడిసప్పుడు కాకుండా వచ్చి తమను బలవంతంగా అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌లలో బంధించారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అరోపించారు. ఇప్పటికైన పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించడం మాని చట్టప్రకరాం నడుచుకోవాలని, తమను అక్రమంగా అదుపులోకి తీసుకోవడం మానుకోని వదిలేయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ముందస్తు అరెస్టు చేసిన వారిలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, సింగిల్‌విండోల అధ్యక్షులు పొనగంటి సంపత్, ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు టంగుటూరి రాజ్‌కుమార్, కొలిపాక శ్రీనివాస్, గూడురు ప్రతాపరెడ్డి, ఇరుముల్ల సురేందర్‌రెడ్డి, పోరెడ్డి దయాకర్, గాజుల భాస్కర్, దయ్యాల శ్రీనివాస్, పాతకాల రమేష్, బండారి ముత్తయ్య, నేల కుమార్, భానుచందర్‌లతో పాటు పలువురిని పోలీసులు మందస్తుగా అరెస్టు చేసారు.



## ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై.. పోలీసులకు ఫిర్యాదు

### ఫిర్యాదు చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలని యువజన కాం గ్రెస్ నాయకులు శుక్రవారం స్థానిక హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ హుజురాబాద్ శాననసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి ఉద్దేశ్యపూర్వకంగా భయానక వాతవారణానికి తెరలేపి లేనిపోని గొడవలు, విద ్వంసాలు సృష్టిస్తూ ప్రాంతీయ విబేదాలు అంటూ రెండు రాష్ట్రాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులను రెచ్చగొడుతూ ఇరు పార్టీల కార్యకర్తల మధ్య గొడవలు సృష్టించి రాజకీయంగా కౌశిక్‌రెడ్డి తమ పార్టీ పెద్దల వద్ద మన్ననలు పొందడం కోసం అదేవిధంగా సామాజిక మాధ్యమాల్లో, మీడియాలో ఎప్పటికి ఎదో ఒక వార్తల్లో నిలపడం కోసం మహిళలను కించపరుస్తూ చీర, గాజులు అంటూ మీడియా ద్వారా గొడవలు సృష్టిస్తున్నారన్నారు. అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తూ ప్రశాంతమైన తెలంగాణ రాష్ట్రాన్ని అగ్ని గుండంగా మార్చి ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్న హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కౌశిక్‌రెడ్డి లాంటి వ్యక్తుల పట్ల తెలంగాణ సమాజాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యవజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సందుమల్ల నరేష్, టేకుల శ్రావణ్, నాయకులు బండ నవీన్, జంగ అనిల్, లంకదాసరి గంగరాజు, ఇప్పలపల్లి చంద్రశేఖర్, నరెడ్ల వినోద్‌రెడ్డి, చల్లూరి విష్ణువర్ధన్, చెంచల మణిదీప్, జన్ను ప్రసాద్, ఆకునూరి అజిత్, నాగరాజు, కార్తికేయలతో పాటు పలువురు పాల్గొన్నారు.



## క్రీడలు శారీరక మానసిక దృడత్వానికి దోహదపడుతాయి.. సిఐ రవి

**జమ్మికుంట, ప్రభాతవార్త:**

విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని క్రీడలు శారీరక మానసిక దృడత్వానికి దోహదపడుతాయని జమ్మికుంట సిఐ వరంగంటి రవి అన్నారు. 68వ ఎస్‌జిఎఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జమ్మికుంట మడంల స్థాయి క్రీడ పోటీల ముగింపు, బహుమతి ప్రధానోత్సవం శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ వరంగంటి రవి, ట్రస్మా మండల అధ్యక్షులు సంపత్‌రావులు హజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు తప్పకుండా శారీరక దారుడ్యం కలిగి ఉండాలని అందుకుగాను ప్రతిరోజు విద్యార్థినీ, విద్యార్థులు ఆటలలో పాల్గొనాలని సూచించారు. మండల స్థాయిలో పాల్గొని గెలుపొందిన మొదట, రెండోవ బహుమతి పొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల ప్రదానోపాద్యాయుల సదానందం, బాలికల పాఠశాల ప్రిన్సిపల్ సుధాకర్, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ శ్రీలత, టిజి పిఈటిఎ అధ్యక్షులు సొల్లు సారయ్య, వ్యాయామ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.




## ఆత్మహత్యల నివారణపై విద్యార్థులకు అవగాహన..

**వీణవంక, ప్రభాతవార్త:**

వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ కె రాజిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆత్మహత్యల నివారణపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ వైధ్యాదికారి వరుణ, జిల్లా మానసిక విభాగం అధికారి హజరైయ్యారు. ఈ సందర్భంగా వైధ్యాధికారి, మానసిక విభాగ అదికారులు మాట్లాడుతూ మానసికంగా దృడంగా ఉండాలని, సమస్యలను అది గమించుటకు తల్లిదండ్రులకు గానీ, అధ్యాపకులకు గానీ డాక్టర్‌కు గానీ తెలియ పర్చాలన్నారు. ఆత్మహత్య క్షణికావేశముతో తీసుకునే నిర్ణయమని, కుటుంబానికి హానీ కల్గించే నిర్ణయాలు తీసుకోవద్దని, జీవితమనేది దేవుడిచ్చిన గొప్ప వరమని, తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చే విధంగా చదువుపై దృష్టి సారించి ముందుకు సాగలన్నారు. ఆత్మహత్య మానసిక ఒత్తిడి నుండి ఉద్బవించిందని, మానసిక ఒత్తిడి నివారణకు వ్యాయమాలు చేస్తే ఒత్తిడిని దూరం చేసుకోవచ్చునని, డ్రగ్స్‌కు సైతం దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పలువురు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## విద్యుత్ అంతరాయంకు వినియోగదారులు సహకరించాలి.. ఏఈ సురేష్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

జమ్మికుంట పట్టణంలో 33/11 కెవి ఆబాది జమ్మికుంట సబ్ స్టేషన్ నిర్వహాణ పనుల వైపు ఉదయం 12.00గంటల నుండి మద్యాహ్నాం 2.00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని శుక్రవారం పట్టణ ఏఈ సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జమ్మికుంట పట్టణంలోని కృష్ణాకాలనీ, ఎంప్లాయిస్ కాలనీ, టీచర్స్ కాలనీ, కొత్త మార్కెట్ ఏరియా, వీణవంక రోడ్డు, కొండూరి కాంప్లెక్స్, గాందీచౌక్ ఏరియా, శాలవాడ, సివిల్ హాస్పిటల్ ఏరియా, ఆబాది జమ్మికుంట, కేశవపూర్, ఆబాది జమ్మికుంట ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని, పట్టణంలోని వినియోగదారులు, మిల్లుల యజమానులు సహకరించాలని ఏఈ సురేష్ అన్నారు.

## కన్నుల పండుగగా కుంకుమార్చన

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

గణేష్ నవరాత్రుత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని గాంధీ నగర్‌లో వినాయక మండపం వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాథునికి వేద పండితులు శంకర్ శర్మ సమక్షంలో కుంకుమ పూజా కార్యక్రమం జరిపించారు. పంచామృత అభిషేకం, అర్చన, గణపతి అష్టోత్తర శతనామావళి అనంతరం మహిళలచే అత్యంత భక్తిశ్రద్ధలతో లక్ష్మి దేవి ప్రతిమకు పూలు, పండ్లు, తమలపాకులు, కుడుకలు, గాజులు తదితర పూజా సామాగ్రితో అలంకరింపజేసిన సహస్ర పారాయణం చేయిస్తూ ఘనంగా సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ దంపతులు అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా పండితులు శంకర్ శర్మ మాట్లాడుతూ మంగళకరమైన ద్రవ్యాలలో కుంకుమకు ఎంతో ప్రాధాన్యత ఉన్నదని, ఈకుంకుమతో అమ్మవారిని అర్పించడం విశేష ఫలదాయకమని కుంకుమ యొక్క విశిష్టతను తెలిపారు. ఈ కార ్యక్రమంలో ఉత్సవ కమిటీ, మహిళలు పాల్గొన్నారు.



## ఎల్లమ్మ చెరువులో వినాయక నిమజ్జనం పాయింట్ వద్ద ఏర్పాట్ల పరిశీలన

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

జిల్లాలో వైభవోపేతంగా గణేష్ నిమజ్జనం జరిపేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేసినట్లు అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి ఎల్లమ్మ చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి చేసిన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ పరిశీలించారు. అనంతరం అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను కట్టుదిట్టంగా పూర్తి చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు పోలీసులు అందించేలా చర్యలు తీసుకున్నామని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి కాంగ్రెస్ అసమర్థ పాలనకు నిదర్శనం

- బిఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయాలి
- లేకపోతే ప్రజా కోర్టులో శిక్ష తప్పదు
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ గుండాలు దాడి చేస్తున్న కూడా నివారించలేకపోవడం కాంగ్రెస్ అసమర్థ పాలనకు నిదర్శనమని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడిని నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో స్థానిక గోదావరి బ్రిడ్జిపై బిఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఎమ్మెల్యే అరకపూడి గాంధీ అనుచరులను వెంట వేసుకొని తోటి శాసన సభ్యునిపై దాడి చేయడం హేయమైన చర్యని తీవ్రంగా ఖండించారు. తాను కాంగ్రెస్‌లో చేరలేదని, బిఆర్ఎస్‌లోనే ఉన్నానని అరకపూడి గాంధీ మాటలకు కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ శాంతియుతంగా అరకపూడి గాంధీ ఇంటిపై బిఆర్ఎస్ జెండా ఎగురవేసి అతనికి పార్టీ కండువా కప్పి కెసిఆర్ వద్దకు తీసుకెళ్తానని అన్నారని, రాజకీయాలలో దానికి అభిప్రాయం చెప్పాలి కానీ సమాధానం చెప్పకుండా కౌశిక్ రెడ్డిపై వాడరాని భాష మాట్లాడుతూ ఇంటిపై దాడికి రావడం సిగ్గుచేటని, కౌశిక్ రెడ్డిని పోలీసులతో ఇంటిలోనే నిర్బంధించిన ప్రభుత్వం అరకపూడి గాంధీని మాత్రం వందలాది అనుచరులతో కౌశిక్ రెడ్డి ఇంటిపై వెళ్లి దాడి చేసేలా ఉసిగొల్పిందని ఆరోపించారు. బిఆర్ఎస్ నుంచి గెలిచిన కాంగ్రెస్‌లో చేరిన అరకపూడి గాంధీ, మిగతా ఎమ్మెల్యేలు రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయాలని, లేకుంటే ప్రజా కోర్టులో శిక్ష తప్పదని హెచ్చరించారు. అక్కడికి పోలీసులు చేరుకొని నిరసనకు దిగిన వారిని అరెస్ట్ చేశారు. నిరసనలు కూడా తెలపకుండా అరెస్ట్ చేసి జైపూర్ పోలీస్ స్టేషన్‌లో తమపై కేసు నమోదు చేశారని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఈ నిరసనలో కార్పొరేటర్లు, నాయకులు పెంట రాజేష్, బొడ్డు రవీందర్, నూతి తిరుపతి, జక్కుల తిరుపతి, కృష్ణవేణి, గాదం విజయ, గుంపుల లక్ష్మి, సంధ్యారెడ్డి, స్వప్న, తిరుమల, లింగాపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ప్రశాంత్, శ్రావణ్, బొబ్బిలి సతీష్ తదితరులున్నారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్‌పై ఇచ్చిన హామీ నీటి మూటలేనా

- ఉప ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటాం
- ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయితేజ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ వంద రోజుల్లో ఫీజు రియంబర్స్‌మెంట్‌పై ఇచ్చిన హామీ వట్టి నీటి మూటలేనా అని ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయితేజ ప్రశ్నించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి తీరని అన్యాయం చేస్తుందని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో మద్యానికి మంత్రి ఉన్నాడని, విద్యకు మంత్రి లేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వంకు విద్యా రంగంపై ఉన్న చిత్తశుద్ధి కనిపిస్తుందని ఎద్దేవ చేశారు. శాతవాహన యూనివర్శిటీ వద్ద శాంతియుతంగా నిరసన చేపడుతున్న ఎబివిపి కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెట్టి ముగ్గురు కార్యకర్తలను కుట్రపూరితంగా జైలుకు పంపడం కాంగ్రెస్ ప్రభుత్వం కుటిలనీతిని బహిర్గతం చేస్తోందని విమర్శించారు. విద్యా రంగం సమస్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పెద్దపల్లి జిల్లా పర్యటనను అడ్డుకుంటామని పేర్కొన్నారు.



# కాంగ్రెస్ నిరంకుశ పాలనకు ముందస్తు అరెస్ట్‌లు నిదర్శనం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కాంగ్రెస్ నిరంకుశ పాలనకు బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్ట్‌లు నిదర్శనమని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. బిఆర్ఎస్ పిలుపు మేరకు నిరసనలో పాల్గొంటారని యైటింక్లయిన్‌కాలనీ బిఆర్ఎస్ నాయకులను పోలీసులు శుక్రవారం ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే అరకపూడి కాంగ్రెస్ నాయకులను వెంట వేసుకొని తోటి శాసన సభ్యునిపై దాడి చేయడం హేయమైన చర్యని తీవ్రంగా ఖండించారు. మాజీ మంత్రి హరీష్ పాడి కౌశిక్ రెడ్డికి మద్దతు తెలిపేందుకు వెళ్తున్న క్రమంలో అరెస్ట్ చేసి, వివిధ పోలీస్ స్టేషన్‌లకు తిప్పుతూ డ్రామాలు ఆడారని అన్నారు. నిరసనలు కూడా తెలపకుండా అరెస్ట్ చేయడాన్ని అణిచివేయడమే కాంగ్రెస్ ప్రజా పాలన అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై ఇలాంటి దాడులు మళ్లీ పునరావృతం అయితే ఊరుకోబోమని హెచ్చరించారు. అరెస్టయిన వారిలో కార్పొరేటర్ మందల కిషన్ రెడ్డి, మేడి సదానందం, కొండ్ర స్టాలిన్ గౌడ్, గుడెల్లి రామచందర్, పులి రాకేష్, దాసరి బాలరాజు, బేతి చంద్రయ్య, కుమార్ నాయక్, కుమార్ తదితరులున్నారు.

# వినాయకుని కృపతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

- తాజా మాజీ జడ్పిటిసి మినుపాల స్వరూప ప్రకాష్ రావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

వినాయకుని కృపతో పెద్దపల్లి నియోజక వర్గ ప్రజలంతా ఆర్థికంగా అన్ని వ్యాపారాలలో రాణించి సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, తాజా మాజీ జడ్పిటిసి మినుపాల స్వరూప రాణి ప్రకాష్ రావు అన్నారు. మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్‌లో వినాయక మండపం వద్ద మాజీ సర్పంచ్, కరీంనగర్ ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల ఫోరం సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ, కౌన్సిలర్ అరుణ బాబు రావు, గాంధీ నగర్ యూత్ నాయకుల ఆధ్వర్యంలో ప్రకాష్ రావు, అన్నయ్య గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడి శ్రీనివాస్, అంతటి లక్ష్మణ్, సామల రాజేంద్ర ప్రసాద్, మేడి శ్రీధర్, ఎల్లె శివ, సముద్రాల విష్ణు, అనుమాల సూరజ్,



దేవరకొండ సన్నీ, గుంటి సాయి, చిలగాని సందీప్, ఒరాం సురేష్, బొమ్మ సాయి, వేముల నవీన్, బబ్బెర ప్రణయ్, కురమ ధీరజ్ తదితరులున్నారు.

# హామీ పత్రం ఇచ్చి తీసుకెళ్లవచ్చు

- నగర కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్

గోదావరిఖని, ప్రభాతవార్త.

రోడ్లపై తిరుగుతున్న పశువులను నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో బంజరు దొడ్డికి తరలించిన నేపథ్యంలో రెండు రోజుల్లోగా యాజమానులు జరిమానా చెల్లించి, మరల రోడ్లపై వదలమని వ్రాతపూర్వకంగా హామీ పత్రం ఇచ్చి తీసుకు వెళ్లవచ్చని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. గడువు తేదీ దాటిన తరువాత వాటిని ఇతర ప్రాంతాల్లోని గోశాలలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఇతర ప్రాంతాల్లోని గోశాలలకు తరలించిన పశువులను యాజమానులు తిరిగి పొందడం కష్టమవుతుందని తెలిపారు.

## పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్ అక్రమం

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై ఎమ్మెల్యే అరకపూడి గాంధీ కాంగ్రెస్ గుండాలతో వచ్చి దాడి చేశారని ఆరోపిస్తూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు కౌశిక్ రెడ్డికి మద్దతు తెలపడానికి వెళ్తున్న క్రమంలో మార్గం మధ్యలో అరెస్ట్ చేయడం, అదేవిధంగా ప్రభుత్వ తీరుకు నిరసన తెలియజేయడానికి బిఆర్ఎస్ ఇచ్చిన పిలుపుతో రాష్ట్రంలో బిఆర్ఎస్ నాయకులను ముందస్తుగా ఎక్కడికక్కడే అరెస్ట్ చేసి నిర్బంధించడాన్ని బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతోనే బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై ఎమ్మెల్యే అరకపూడి గాంధీ, కాంగ్రెస్ గుండాలు దాడి చేశారని, బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడికి కాంగ్రెస్ ఉసిగొల్పిందని వారు ఆరోపించారు. ఇలాంటి సంఘటనలు మరలా పునరావృతం అయితే సహించేది లేదని హెచ్చరించారు.

# కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- ఆర్జీ I జిఎం పర్సనల్‌కు టిసికెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మద్దెల వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆర్జీ 1 జిఎం పర్సనల్‌కు కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. మహిళా కాంట్రాక్టు కార్మికులకు పని ప్రదేశాల వద్ద టాయిలెట్స్ సమస్య తీవ్రంగా ఉందని, వెంటనే టాయిలెట్లను నిర్మించాలని కోరారు. సెక్యూరిటీ సంస్థ డెల్టా కంపెనీ కావడంతో కంపెనీలో పని చేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు నూతన టెండర్లు అమలు కాక ఉపాధి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే సమస్యను పరిష్కరించాలని, అదేవిధంగా యూనిఫారం పర్మినెంట్ సెక్యూరిటీ గార్డులకు ఇచ్చిన విధంగా ఇవ్వాలని, సరైన సమయానికి అంటే ఒకటి నుంచి 10వ తేదీ లోపు వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి అందించిన వారిలో నాయకులు సరిగమల మధు, కమటం సందీప్ తదితరులున్నారు.

# దుర్గాయూత్ గణనాథునికి ప్రత్యేక పూజలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 42వ డివిజన్ మేదరి బస్తీ విశ్వ కథా స్కూల్ గ్రౌండ్‌లో దుర్గా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథునికి శుక్రవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్పొరేటర్ బాలరాజ్ కుమార్ దంపతులు పాల్గొని ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రజలను చల్లంగా చూడాలని ఈ సందర్భంగా వేడుకున్నారు. అనంతరం వీరేశం పద్మ దంపతులు చేపట్టిన అన్నదానంను కార్పొరేటర్ ప్రారంభించారు

# పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం

**- సిడిపిఒ కస్తూరి**

చొప్పదండి ప్రభాతవార్త:



విద్యార్థులు పౌష్టికాహారాన్ని తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని గంగాధర ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ కస్తూరి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాలలో విద్యార్థులకు పోషణమాసం సందర్భంగా పోషకాహార ప్రాముఖ్యత రక్తహీనత, గుడ్‌టచ్, బ్యాడ్ టచ్, మొబైల్ వాడకం, వ్యక్తిగత పరిశుభ్రత హెల్ప్‌లైన్ నెంబరు తదితర అంశాలపై 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆరోగ్యశాఖ వైద్యులు విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించి హెచ్‌బి టెస్టులు చేసి, మందులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి, గురుకుల ప్రిన్సిపాల్ ఎల్. స్వాతి, వైస్‌ప్రిన్సిపాల్ పద్మజ, ఎసిడిపిఒ నర్సింగరాణి, వైద్యులు డా. కీర్తన, ఆర్‌బిఎస్ కె బృందం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, సఖి కో ఆర్డినేటర్ లక్ష్మి, మహిళా సాధికారిత డిఎంసి కో ఆర్డినేటర్ శ్రీలత, జెండర్ స్పెషలిస్టు శైలజ, పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ రోమిల, ఎపిఎం నర్మద, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో అదనపు బస్సు కేటాయించాలి

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలకు అదనపు బస్సు విద్యార్థుల సౌకర్యం కోసం కేటాయించాలని మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి కోరారు. ఈ మేరకువిద్యార్థుల తల్లిదండ్రులతో రాగంపేట గ్రామంలో పోస్టుకార్డు ఉద్యమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. 17 గ్రామాల నుండి 350 మంది బాలికలు, 100 మంది బాలురు మోడల్ స్కూల్‌కు వెళ్తున్నారని కేవలం రెండు బస్సులు నడిపించడంతో విద్యార్థులకు ఇబ్బందులు ఎదురౌతున్నాయని అన్నారు. రాష్ట్ర రవాణాశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తక్షణమే చర్య తీసుకుని బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉడుత రమేష్, జెరిపోతుల లక్ష్మి, సందనవేని కొమురయ్య, నీలి లక్ష్మణ్, నీలి మల్లయ్య, బసరవేని తిరుపతి, దీకొండ లచ్చయ్య, గసికంటి రవి, యామ గంగయ్య, తీగల పరమేష్, ఎరుకల తిరుపతి గౌడ్, ముంజాల అశోక్, బోనగిరి శ్రీనివాస్,



మామిడి కనుకయ్య, దురుముట్ల గంగరాజు, గుండె వెంకటేష్, బొగ్గుట్ల ముణి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథుని పూజలు

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని మండల ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య, గణేష్ ఉత్సవ కమిటి ఆద్వర్యంలో కన్యకా పరమేశ్వరి ఆలయంలో గణనాథునికి ఘనంగా పూజలు నిర్వహించారు మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం మహిళలు కుంకుమ పూజ చేశారు. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, కౌన్సిలర్లు మాడూరి శ్రీనివాస్, నలుమాచు జ్యోతి రామకృష్ణ, ఆర్యవైశ్య సంఘాల నాయకులు కొల్లూరి ఆనందం, కొత్తపల్లి లక్ష్మణ్‌బాబు, సూర ఆనందం, కాసం శ్రీనివాస్, కాశినాథం, కొల్లూరి జితేందర్, పెద్ది గోపికృష్ణ, హరినాథ్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన బోరుప్రారంభించిన చైర్‌పర్సన్

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని 9వ వార్డు పరిదిలోని నేషనల్ వే బ్రిడ్జి సమీపంలో నూతన బోర్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, మున్సిపల్ కమీషనర్ నాగరాజు ప్రారంభించారు. ప్రజల సౌకర్యార్థం ఈ బోరును ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు కౌన్సిలర్ కొట్టె అశోక్, నాయకులు ఇప్పనపల్లి సాంబయ్య, మహేశుని మల్లేశం, వార్డు అధికారి లక్ష్మయ్య, స్థానికులు వడ్లూరి విజయ్, కల్లెపల్లి అనిల్‌కపుర్, వడ్లూరి లక్ష్మి, వడ్లూరి దుర్గయ్య, వడ్లూరి అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

చొప్పదండి ప్రభాతవార్త:



మాజీ మంత్రి హరీష్‌రావు పిలుపు మేరకు బిఆర్ఎస్ నాయకులు హైద్రాబాద్ బయలుదేరుతుండగా పోలీసులు బిఆర్ఎస్ నాయకులను ఎస్సై జి అనూష ముందస్తుగా ఆరెస్టు చేసి ఠాణాకు తరలించారు. బిఆర్ఎస్ నాయకులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, లోక రాజేశ్వర్ రెడ్డి, కొత్తగంగారెడ్డి, మడూరి శ్రీనివాస్, ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, మాచర్ల వినయ్‌కుమార్, గాండ్ల లక్ష్మణ్, నరేష్‌రావణ్, నలుమాచు రామకృష్ణ, ఎండి అజ్జు, మావురపు మహేష్, పెద్దెల్లి అనిల్, పలువురు నాయకులు అరెస్టయిన వారిలో ఉన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు అరెస్టు అప్రజాస్వామికం

గొల్లపల్లి,ప్రభాతవార్త :

మాజీ మంత్రి హరీష్‌రావుతోపాటు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల అక్రమ అరెస్టుకు నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరిన గొల్లపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లం రమేష్,మండల కో ఆర్డినేటర్ బోయపోతు గంగాధర్,మాజీ మార్కెట్ చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు,సోషల్ మీడియా మండల కన్వీనర్ కోమల్ల జలేంధర్,యూత్ మండల ఉపాద్యాక్షుడు సల్లూరి శోభన్‌గౌడ్,బిఆర్ఎస్‌వి మండల ప్రధాన కార్యదర్శి పల్లెర్ల వినయ్,సీనియర్ నాయకులు జనుప వెంకటేష్,ముద్దం లక్ష్మణ్‌గౌడ్,రత్నం,దావుల రాకేష్,వినోద్‌లను అరెస్టు చేసి గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్బంగా పార్టీ మండల కోఆర్డినేటర్ గంగాధర్ మాట్లాడుతూ నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న వారిని అర్థరాత్రి అక్రమ అరెస్టులను మేము ఖండిస్తున్నామని ఈ అరెస్టు అప్రజాస్వామికమని హైదరాబాద్‌లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిని ముట్టడించి దాడి చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని నాయకులను అర్థరాత్రి అరెస్టు చేసినంత మాత్రాన పోరాటం ఆగదన్నారు.

# చొప్పదండి వార్త

## షిరిడి సాయి భజనమండలి ఆద్వర్యంలో భజనలు

చొప్పదండి ప్రభాతవార్త:



వినాయక నవరాత్రోత్సవాల సందర్బంగా షిరిడి సాయి భజనమండలి ఆద్వర్యంలో ప్రతి రోజు భజన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని నిర్వహకులు దండె లింగన్న, గురుస్వాములు పిట్టల రఘు తెలిపారు. వినాయక ఉత్సవ కమిటి ఆహ్వానం మేరకు సంతోష్‌నగర్, శివగణేష్, వినాయక మండపం వద్ద భజన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దండె లింగన్న, పిట్టల రఘు, దూస రాము, దండె కొమురయ్య, పుదరి నారాయణ, రాములు, కొక్కుల మునిందర్, ప్రణీత్, మంచికట్లవిఠల్, చీకట్ల లచ్చయ్య, బత్తుల రవి, దండె సత్యనాంద్, కొత్తపల్లి శ్రీనివాస్, దూస లావణ్య, దండె లావణ్య, మంద విజయ, దూస శారద, అరుణ, తాటిపెల్లి స్వప్న, తదితరులు పాల్గొన్నారు. భజన మండలి సభ్యులను ఆలయ కమిటి చైర్మెన్ గుర్రం హన్మంతరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా కుంకుమ పూజలు

చొప్పదండి ప్రభాతవార్త:

వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చొప్పదండి పట్టణంలోని గణేష్ ఉత్సవ కమిటి బీర్‌నగర్ ఆద్వర్యంలో వినాయక మండపం వద్ద భక్తులు కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో హజరై గణనాథుని కృపకు పాత్రులైనారు. ఈ కార్యక్రమంలో రాజన్నల తిరుపతి, నిట్టు శ్రీనివాస్, బండారి అనిల్, నిట్టు మునిష్, బండారి రాయుడు, గుంటి సాగర్, విరబ్రహ్మచారి, బండారి సాయి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్టస్థాయి బేస్‌బాల్ పోటీలకు మారుమూల పాఠశాల విద్యార్థులు ఎంపిక

భీమారం,ప్రభాతవార్త :





భీమారం మండలంలోని గోవిందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గంగవేని సంతోష్,కొప్పుల రామ్‌చరణ్,లోలపు రాహుల్ రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు రాహుల్ రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాద్యాయులు ఆష్పాక్ హుస్సేన్ తెలిపారు.ఈనెల 14,15,16 తేదిలలో నిర్మల్ జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారని పాఠశాల వ్యాయామ ఉపాద్యాయులు ప్రశాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయుని,ఉపాద్యాయులు,గ్రామ తాజా మాజీ సర్పంచ్ కరండ్ల మధుకర్,ఎంపిటిసి నెల్లుట్ల పూర్ణిమ ప్రభాకర్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కవితశోభన్,గ్రామ పెద్దలు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# కలకలం రేపుతున్న నకిలీ డాక్యుమెంట్

**- తహశీల్దార్‌ను అదుపులోకి తీసుకొని విచారించిన పోలీసులు**

**- సమగ్ర విచారణ జరుపుతున్న పోలీసులు**

చందుర్తి, ప్రభాతవార్త.

నకిలీ డాక్యుమెంట్ వ్యవహారం కలకలం రేపుతుంది. చందుర్తి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన సలేంద్ర రాజమల్లయ్య 104, 105 సర్వే నెంబర్‌లో మూడు ఎకరాల 28 గుంటల భూమిని సాదా బైనామా ద్వారా మూడపల్లి గ్రామానికి చెందిన నక్క చిన్న మల్లయ్య, వెంకయ్య, దేవయ్య దగ్గర 40 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసి కబ్జాలో ఉంటూ వ్యవసాయం చేస్తు న్నాడు. ఈ భూమిని ఇదే గ్రామానికి చెందిన సలేంద్ర లక్ష్మి భర్త గంగయ్య, సలేంద్ర వేణు బోయినపల్లి మండలం అనంతపల్లి గ్రామం అడ్రస్‌తో 2011లో నకిలీ డాక్యు మెంట్లను సృష్టించి చందుర్తి తహశీల్దార్ కార్యాలయంలో 2022లో పట్టా పొందారు. కబ్జాలో ఉన్న రాజమల్లయ్య, మల్లే శంను పట్టాపాస్ బుక్‌తో వచ్చి ఈ భూమి మాదే అంటూ గొడవ సృష్టిం చడంతో బాధితుడు మల్లేశం సమాచార హక్కు చట్టం కింద చందుర్తి తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేయగా అసలు బాగోతం బయటపడింది. దీంతో మూడు నెలల క్రితం చందుర్తి పోలీస్ స్టేషన్‌లో రాజమల్లయ్య, మల్లేశం ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. 2022లో అప్పుడు తహశీల్దార్‌గా పని చేసిన నరేష్‌పై కేసు నమోదు చేశారు. దీంతో తహశీల్దార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని ఈ డాక్యుమెంట్ పట్టా మార్పిడిపై పోలీసులు విచారణ నిర్వహించారు. ఈ విషయమైన చందుర్తి సిఐ వెంకటేశ్వర్లును వివరణ కోరగా, తమ భూమిని అక్రమంగా ఇతరులకు పట్టా చేశారని బాధితులు రాజమల్లయ్య, మల్లేశం తహశీల్దార్ నరేష్‌పై ఫిర్యాదు చేయగా, మల్లేశం తహశీల్దార్ నరేష్‌పై ఫిర్యాదు చేయగా, విచారించి వదిలి పెట్టడం జరిగిందని అన్నారు.

# ఘనంగా సాయుధ పోరాట వారోత్సవాలు

చందుర్తి, ప్రభాతవార్త.

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా అమరుడైన స్వాతంత్ర సమరయోధుడు గడ్డం తిరుపతి రెడ్డి స్మారక స్థూపం వద్ద ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజక వరగ ఇన్‌ఛార్జి కడారి రాములు మాట్లాడుతూ సిపిఐ పార్టీ రాష్ట్ర పిలుపులో భాగంగా నిజాంనిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేసి అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను గుర్తుకు తెచ్చుకొని బావి తరాలకు ఆ స్ఫూర్తిని తెలిపేందుకు భవిష్యత్ పోరాటాల కోసం ఈ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు వేణు, అనసూర్య, గాజుల పోశెట్టి, శాంతక్క, కటకం మల్లేశం, గడ్డం



లచ్చిరెడ్డి, కుమ్మరి చిరంజీవి, కుమ్మరి సాయి, ప్రభాకర్, క్రాంతి తదితరులున్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

చందుర్తి, ప్రభాతవార్త.



హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని ఇంటిపై దాడి చేయడం, అలాగే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీష్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్ రెడ్డి, ఇతర ఎమ్మెల్యేలను అక్రమంగా అరెస్ట్ చేయడంతో శుక్రవారం సిపి కార్యాలయం ముట్టడికి బిఆర్ఎస్ పార్టీ పిలుపునివ్వగా ముందస్తుగా చందుర్తి బిఆర్ఎస్ మండల నాయకులు బైరగోని రమేష్, దుమ్ము అంజయ్య, బత్తుల కమలాకర్, అబ్రహం తదితరులను శుక్రవారం చందుర్తి పోలీసులు అదుపులోకి తీసుకని సొంత పూచికత్తుపై వదిలిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్ట్‌లో బిఆర్ఎస్ పార్టీని అడ్డుకోలేరని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ అభియాన్

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం మర్రిగడ్డ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ పోషకాహారాలతో కూడిన ఆహార పదార్థాల స్టాల్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు విజయ, ఎఎన్ఎం రేణుక, ఆశా కార్యకర్తలు మమత, రేణుక, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ ఉద్యోగులకు పదోన్నతులు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో పని చేస్తున్న ఉద్యోగులు పలువురికి పదోన్నతులు లభించాయి. ఆలయంలో రికార్డ్ అసిస్టెంట్‌లుగా విధులు నిర్వహిస్తున్న నరాల రాజు, పోల్సాని రాజు, రాకేష్, గుడిపల్లి రమణ, మేకల వెంకటేష్, కనకదుర్గలకు జూనియర్ అసిస్టెంట్‌లుగా పదోన్నతులు లభించాయి. శుక్రవారం వీరికి ఆలయ ఈవో కె.వినోద్ రెడ్డి చేతుల మీదుగా పదోన్నతి ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓలు శ్రవణ్, శ్రీనివాస్‌లతోపాటుగా పర్యవేక్షకులు పూజిత, కూరగాయల శ్రీనివాస్, పురాణం వంశీ ఉన్నారు.

## ఏచూరి మరణం దేశంలోని విద్యార్థి, ప్రజానీకానికి తీరని లోటు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు సీతారామయ్య ఏచూరి మరణం దేశంలోని విద్యార్థి, ప్రజానీకానికి తీరని లోటని మాజీ రాష్ట్ర నాయకులు ఎర్రవెల్లి ముత్యం రావు, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీపల్లి రవీందర్ అన్నారు. ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బాలికల జూనియర్ కళావాలలో సీతారం ఏచూరి చిత్ర పటానికి వారు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాస్వామిక విధానాలను ఎండగడుతూ, చైతన్యం వైపు నడిపించిన గొప్ప రాజకీయ యోధుడు ఏచూరి మరణం బాధాకరమన్నారు.ఆర్ల సందీప్, జిల్లెల్ల ప్రశాంత్, బందెల రాజశేఖర్, డివైఎఫ్ఐ నాయకులు గొర్రెంకల సురేష్, జోష్ణ, ఫాతిమా, ప్రవళిక, సారిక తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## అన్నదానంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణంలోని 24వ వార్డులో వినాయక మండపం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన అన్నదానంలో కాంగ్రెస్ నాయకులు అన్నారం శ్రీనివాస్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు ఆయన స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## అన్నదానంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణంలోని ఈగల్స్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని మండపం వద్ద శుక్రవారం పీచర శ్రీనివాస రావు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ ఒసదర్భంగా ఆయన అన్నదానం ప్రారంభించి, స్వయంగా భక్తులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో పోతు అనిల్, వంగపెల్లి ప్రశాంత్, గాజుల నరేష్, రాజశేఖర్, దినేష్, జిలానీ, మహేష్, అనిల్, అజయ్, విష్ణు, శ్రీకాంత్ గౌడ్, సుమన్, దేవేందర్ తదితరులున్నారు.

## ఏచూరి మరణం దేశానికి తీరని లోటు

వేములవాడ, ప్రభాతవార్త.




సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు సీతారామయ్య ఏచూరి మరణం దేశానికి తీరని లోటని ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ అన్నారు. ఎస్ఎఫ్ఐ వేములవాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ తల్లి చౌరస్తాలో సీతారాం ఏచూరి చిత్ర పటానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాస్వామిక విధానాలను ఎండగడుతూ, చైతన్యం వైపు నడిపించిన గొప్ప రాజకీయ యోధుడు ఏచూరి మరణం బాధాకరమని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామల్ల సాయి భరత్, కడారి శివ, కార్తీక్, సాయి కుమార్, సాయి అనురాజ్ పాల్గొన్నారు.

## విద్యార్థుల కోసం బెంచీల ఏర్పాటు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల బస్టాండ్ వద్ద విద్యార్థుల సౌకర్యం కోసం చందుర్తి గ్రామానికి చెందిన పొంచెట్టి నర్సయ్య స్మారకార్థం తిరుమల్ విద్యార్థులకు సిమెంట్ బెంచీలను ఏర్పాటు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేసిన తిరుమల్‌ను కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ కృపాకర్ అభినందించారు.

# పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలి

**- సిడిపిఓ పుష్పలత**

ముత్తారం, ప్రభాతవార్త.



పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని

అందించాలని మంథని ఐసిడిఎస్ సిడిపిఓ పుష్పలత అన్నారు. శుక్రవారం ముత్తారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పోషణ అభియాన్ మాసంను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సామూహిక శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిడిఓ ఎం.సురేష్, మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలింతలు, గర్భిణులు నాణ్యమైన పోషక ఆహారాన్ని తీసుకోవాలని, తద్వారా బిడ్డకు తగిన పోషక విలువలు అందుతాయని సూచించారు. పాలు మరిచిన చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని తల్లులు తప్పకుండా పిల్లలకు ఇవ్వాలని సూచించారు. అలాగే పోషణ మాసం ప్రాముఖ్యతను తెలియజేస్తూ కూరగాయలు, పండ్లు, పప్పు, ధాన్యాలు, గుడ్లు, బాలామృతం, మురుకులతో తయారు చేసిన అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆయాలు, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేల ఇంటిపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



హైదరాబాద్‌లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేసినందుకు సిపిని కలవడానికి వెళ్లిన మాజీ మంత్రి హరీష్‌రావు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిలను అక్రమంగా అరెస్టు చేయడంతో హరీష్‌రావు పిలుపుమేరకు హైదరాబాద్‌కు తరలి వెళ్తున్న బిఆర్ఎస్ నాయకులను కాల్వశ్రీరాంపూర్ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు శుక్రవారం తరలించారు. ఈ సందర్భంగా మండల మాజీ ఎంపీపీ నూనెటి సంపత్‌యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజా పాలన గాలికి వదిలేసి బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఇంటిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేస్తున్నారని నిన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తన అనుచరులతో పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేయడం హేయమైన చర్య అని దాడిపై సిపిని కలవడానికి వెళ్లి మాజీ మంత్రి హరీష్ రావు,పాడి కౌశిక్‌రెడ్డితో పాటు పలువురు మాజీ మంత్రులను ఎమ్మెల్యేను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాపాలన వ్యతిరేకతకు నిదర్శనం అన్నారు. ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ అనుచరులతపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనేటి సంపత్,నాయకులు నిదానపురం దేవయ్య,వడ్లాల శ్రీనివాస్,నూనెటి కుమార్ యాదవ్,కుకట్ల నవీన్,సారంగపాణి,మాదాసి చంద్రు,గూడవు కిరణ్,దర్శల రవి,వంశీ, రామ్మూర్తి, శ్రీకాంత్,హరి,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనాన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**మానకొండూర్ ఇంచార్జ్ సీఐ స్వామి**

మానకొండూర్, ప్రభాతవార్త :




గణేష్ నిమజ్జన వేడుకలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మానకొండూర్ ఇంచార్జ్ సీఐ కె.స్వామి తెలిపారు. శుక్రవారం మానకొండూర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీఐ స్వామి మాట్లాడుతూ మానకొండూర్ చెరువులో జరిగే గణేష్ నిమజ్జనం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. నిమజ్జనం రోజున ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా వరంగల్ నుండి వచ్చే వాహనాలను వల్లెమీద చౌరస్తా నుండి ముంజంపల్లి వైపుగా తరలించడం జరుగు తుందని, భారీ వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టను న్నట్లు తెలిపారు. మానకొండూర్ చెరువులోకి కరీంనగర్ పట్టణంనుండి వందలాది విగ్రహాలు నిమజ్జనానికి తరలి రానున్న దృష్ట్యా చెరువుకట్ట సమీపంలో మూడు భారీ క్రేన్లు, విద్యుత్ దీపాలు, ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. నిమజ్జనం రోజుల డీజేలు పెడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు, భక్తులు స్థానిక పోలీసులకు అధికారులకు సహరించాలని సీఐ కోరారు.

# సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

ఓదెల,ప్రభాతవార్త :




ఓదెల మండలం హైదరాబాదులో గురువారం హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అనుచరులు దాడికి నిరసనగా ఓదెల గ్రామశాఖ అధ్యక్షులు పోలోజు రమేష్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసినారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై రేవంత్‌రెడ్డి ఆదేశానుసారం ఎమ్మెల్యే గాంధీ తన అనుచరులతో కౌశిక్ రెడ్డి ఇంటిపై దౌర్జన్యంగా ఇంటి మీదికి పోయి రాళ్లతో దాడి చేయించి ఆంధ్ర,తెలంగాణ లొల్లిబుట్టిస్తున్న రేవంత్‌రెడ్డి దాని నిరసనగా ఓదెల మండల కేంద్రంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పోలోజు రమేష్,మాజీ గ్రామశాఖ అధ్యక్షులు రాచర్ల కుమార్,మాజీ డైరెక్టర్ కుమారస్వామి,గ్రామ టిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు మార్క రమేష్,గ్రామ టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నాగపురి పైడి సూత్రాల శ్రావణ్,బీరం రవి,కొండ్ర రవి,అప్పని బక్కయ్య,బండ నిఖిల్,బోడకుంట నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# గణేషుని వద్ద కుంకుమ పూజ

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం నర్సాపూర్ ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పండితుల ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు చేసి పాడిపంటలు పండి సుభిక్షంగా ఉండాలని మాంగల్యాన్ని చల్లంగా చూడాలని కోరుకున్నారు. గణేశునికి ఇష్టమైన రకరకాల పిండి వంటలు నైవేద్యంగా సమర్పించారు. కల్వల ధనలక్ష్మీ,కల్వల విమల,కలవ్వ నిర్మల,శ్రావని,కలువల సునీతలతో పాటు మహిళలు పాల్గొన్నారు.

# జాతీయ ఇన్స్పైర్ అవార్డు విద్యార్థిని నవ్యశ్రీకి అభినందన

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

2022-23 విద్య సంవత్సరంలో ఇన్స్పైర్ మానక్ అవార్డు ప్రాజెక్టు కాంపిటీషన్‌లో భాగంగా మన జిల్లా నుండి జిల్లాస్థాయి,రాష్ట్రస్థాయికి పోటీల్లో పాల్గొని జాతీయస్థాయికి ఎంపికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోదూర్ విద్యార్థిని ఫిజికల్ సైన్స్ నవ్యశ్రీ ఎంపికయి ఈనెల 17,18 తేదిలలో న్యూఢిల్లీలో ప్రగతి మైదాన్‌లో జరుగు 11వ జాతీయ ఇన్స్పైర్ అవార్డు ఎగ్జిబిషన్ పోటీలలో పాల్గొనడానికి వెళ్తున్న సందర్భంగా విద్యార్థిని నవ్యశ్రీని గైడ్ టీచర్ శారదని అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్.కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి డా.జగన్‌మోహన్‌రెడ్డి,జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్,గోదూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందారి మధు పాల్గొన్నారు.

మంథని వార్త

# హోమియోపతి వైద్య శిబిరానికి విశేష స్పందన

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో శుక్రవారం ఆయుష్ శాఖ హోమియో వైద్యురాలు డాక్టర్ అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన హోమియోపతి వైద్య శిబిరానికి చక్కని స్పందన లభించింది. గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని హోమియోపతి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వివిధ వ్యాధులతో బాధ పడుతున్న వారికి ఆయుష్ శాఖ హోమియో వైద్యురాలు డాక్టర్ అరుణ ఆరోగ్యం పట్ల సలహాలు, సూచనలు చేసి, మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శ్రీవాణి, జ్యోష్న, డిస్ట్రిక్ట్ ఆయుష్ ప్రోగ్రాం ఆఫీసర్ విద్యా సాగర్, ఫార్మాసిస్ట్ నిర్మల, ఎస్‌సిఎస్ కృష్ణమూర్తి, ఆశాలు, ఎఎన్ఎంలు తదితరులున్నారు.

# ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే తెలియజేయాలి

**- ముత్తారం ఎంపిడిఓ ఎం.సురేష్**

ముత్తారం, ప్రభాతవార్త.



ఓటరు జాబితాపై ఎలాంటి అభ్యంతరాలున్నా పంచాయతీ కార్యదర్శులకు తెలియజేయాలని ముత్తారం ఎంపిడిఓ ఎం.సురేష్ సూచించారు. శుక్రవారం నూతన ఓటరు జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో వార్డుల వారీగా ప్రదర్శనకు పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పకడ్బందీగా ఓటరు జాబితాను రూపొందించడం జరిగిందని, ఎలాంటి తప్పులు దొర్లిన ఓటర్లు సరిచూసుకొని, పంచాయతీ కార్యదర్శులకు సంప్రదించి, సరిచేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల కేంద్రానికి చెందిన భోగం సుధాకర్ అనే యువకుడు శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందాడు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు మృతుడి కుటుంబాన్ని పరామర్శి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల మధు, ఉండింటి శ్యామ్సన్ ఉన్నారు.

# పదిలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

**- ఉత్తీర్ణ శాతం తగ్గుతే ఉపాధ్యాయుల బాధ్యత**

**-జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




పదవ తరగతిలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఉదయం సాయంత్రం ప్రత్యేక క్లాసులు నిర్వహించాలని ఉత్తీర్ణత శాతం తగ్గితే ఉపాధ్యాయుల బ్యాదత వహించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లాకలెక్టర్ మీటింగ్ హాల్లో శుక్రవారం 2025 మార్చిలో జరగబోయే పదవ తరగతి పరీక్షల సన్నాహక సమావేశాన్ని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధ్యక్షతన జిల్లా విద్యాధికారి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల విద్యాధికారులకు,నోడల్ అధికారులకు,రె ఒసిడెన్షియల్ పాఠశాల కో ఆర్డినేటర్లకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్సీ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కావాల్సిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని అందుకు గాను ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ఎంతో వోలు అందరూ కృషి చేయాలని ముందుగా అన్ని పాఠశాలలో పదవ తరగతిలో చదువులో వెనుకబడిన విద్యార్థులు అందరినీ గుర్తించి రాబోయే ఏడు నెలలు వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ విద్యార్థులందరికీ ఉదయం ,సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహించాలని చదవడం,రాయడంలో శిక్షణ ఇచ్చి వారు ఉత్తీర్ణత సాధించే విధంగా తోడ్పడాలని కోరారు. జిల్లా విద్యాధికారి జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థు చదవడం రాయడంపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించి రాబోయే పదవ తరగతి పరీక్షల్లో 100 శాతం గుణాత్మక ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో క్వాలిటీ కో ఆర్డినేటర్ కొక్కుల రాజేష్,మండల విద్యాధి కారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాల రీజనల్ కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

## గణపతి పూజలో ఎస్ఐ దంపతులు

మెట్‌పల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :



పట్టణంలోని వైఎస్ఏ ఆధ్వర్యంలో జరుగుతున్న గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మెటుపల్లి ఎస్ఐ చిరంజీవి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దంపతులను నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఏ అధ్యక్షులు పూదారి శ్యామ్ గౌడ్, గీత కార్మిక సంఘ అధ్యక్షుడు పూదారి సుధాకర్ గౌడ్, అంగ రవి, గుంటుక రవి, మహాజన్ లవ్ కుమార్, దేవేందర్ గౌడ్ చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## దొంగ అరెస్టు

**-బంగారం స్వాధీనం**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన పురం గోవర్ధన్‌రావు ఇంటిలో గుర్తుతెలియని వ్యక్తులు గురువారం దొంగతనానికి పాల్పడగా ఎస్సై రామ్మోహన్ ఆధ్వర్యంలో పోలీసులు 24 గంటలలో దొంగతనాన్ని చేధించి దొంగను పట్టుకున్నారు. గోవర్ధన్‌రావు బీరువాలోని 66 గ్రాముల బంగారుహారం దొంగిలించారనే ఫిర్యాదు మేరకు చాకచక్యంగా వ్యవహరించి దొంగతనానికి పాల్పడిన కర్రోళ్ల నర్సింలును శుక్రవారం అరెస్టు చేశారు. అతని వద్ద నుండి బంగారు గొలుసు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. దొంగను పట్టుకున్న సంఘటనలో ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్‌గౌడ్ స్థానిక పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో నర్మాల వాసి మృతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట గ్రామ శివారులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన ధ్యానబోయిన రాజు (42) అక్కడికక్కడే మృత్యువాతకు గురయ్యాడు. ద్విచక్రవాహనంపై గొల్లపల్లి గ్రామం నుండి కోరుట్లపేట మీదుగా స్వగ్రామానికి తిరిగి వస్తుండగా ఎదురుగా వచ్చిన ద్విచక్రవాహనం ఢీ కొట్టడంతో రాజు తలకు తీవ్ర గాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడు. ఎదురుగా వస్తున్న వాహనదారుడు హన్మ పెద్దపోచయ్యకు చేతి విరిగి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్సై రమాకాంత్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు. రాజు మృతితో కుటుంబికులు భోరున విలపించారు.

# పచ్చని చెట్లపై గొడ్డలి వేటు

**- అడువుల నరికివేత అధికారుల ఉదాసీనత**

సారంగాపూర్,ప్రభాతవార్త :



అటవి విస్తీర్ణం పెంచేందుకు హరితహారంలో మొక్కలు నాటుతుంటే అక్రమార్కులు,అక్రమణదారులు చెట్లు నరికివేస్తూ కలప రవాణాకు పాల్పడుతున్నారు.మండలంలోని రంగపేట్ గ్రామ శివారులో అక్రమంగా కలపను తరలిస్తున్నారు.అక్కడ రోజుకు రెండు నుంచి నాలుగు చెట్లను నరికికలపను అక్రమార్గంగా దాటవేస్తున్నారు.వేసవిలో వన్యప్రాణులకు నీడనిచ్చే అటవి సంపద,చెట్లు కనుమరుగవుతున్నాయి.విపరీతంగా అటవి సంపద నరికివేయడంతో వాతావరణం సమతుల్యం దెబ్బతిని వర్షాలు కురవక కరువు పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని ప్రకృతి ప్రేమికులు వాపోతున్నారు.ఇప్పటికైనా అటవి అధికారులు స్పందించి అక్రమార్కుల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు,ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు.

## రాజారాంపల్లి ఆర్యవైశ్య కుటుంబ సామూహిక కుంకుమ పూజలు

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని రాజారాంపల్లి గ్రామంలో శుక్రవారం ఆర్యవైశ్య కుటుంబ ఆధ్వర్యంలో నవరాత్రుల సందర్భంగా గణపయ్య సన్నిధిలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం స్వామివారికి ప్రత్యేకమైన పూజలు,అర్చనలు,అభిషేకాలు నిర్వహించారు.మహిళలు అధికసంఖ్యలో పాల్గొని కుంకుమార్చన నిర్వహించారు.వేద పండితులు వినయ్‌శర్మ వేద మంత్రాలతో మండపం మారుమోగింది.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య గణపతి నవరాత్రుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఇరుకుల్ల సంతోష్ ఆర్యవైశ్యులు యాంసాని రమేష్,రాయించు రాజేందర్,శివ రమేష్,శివ అంజన్న,కుంకుమల్ల లక్ష్మణ్,ఎర్ర మహేష్,పాత సంతోష్,చౌదారపు సాగర్,ముత్యం శ్రీనివాస్,గంగ సంతోష్,బీరెల్లి రవ,వీరి ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.

## కొత్తపేటలో గణనాథుల వద్ద అన్న ప్రసాదాలు

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని కొత్తపేట గ్రామంలో శుక్రవారం రోజున గణపతి నవరాత్రి ఉత్సవ సందర్భంగా శ్రీశివపుత్ర గణేష్ భక్త మండలి నవయూత్ కొత్తపేట ఆధ్వర్యంలో గణేష్‌ను నవరాత్రుల సందర్భంగా జెరెడ్డి అనూప మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,గ్రామ అధ్యక్షుడు గుర్రాల శ్రావణ్‌రెడ్డి,ఎఎంసి డైరెక్టర్ పోలోజి శ్రీనివాస్,పెద్ది రమేష్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణపతి మండపంలో ఘనంగా కుంకుమ పూజలు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల అర్బన్ మండలంలోని ధరూర్ గ్రామంలోని పాతవాడ గణపతి కొన్ని సంవత్సరాలుగా పాతవాడ వారి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు పాతవాడ వారు ఎంతో భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తూ వస్తున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తూ కుంకుమ పూజలు నిర్వహిస్తుండడం ఆనవాయితీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ధరూర్ గ్రామ పాతవాడ మహిళలు పాతవాడ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గంగాధర్, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, రమేష్, సంపత్‌కుమార్, రాజు, రాకేష్, కార్తీక్, వెంకటేష్, జితేందర్, అనిల్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతతో వ్యాధులు దరిచేరవు

**మున్సిపల్ కమిషనర్ మోహన్**

మెట్‌పల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :



ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవని మున్సిపల్ కమిషనర్ మోహన్ పేర్కొన్నారు. డ్రైడే సందర్భంగా శుక్రవారం పట్టణంలో పలు వార్డులలో నిర్వహించిన వన మహోత్సవంలో భాగంగా డివైడర్లపై ఏపుగా పెరిగిన మొక్కలను కటింగ్ చేయటాన్ని కమిషనర్ పరిశీలించినారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డివైడర్లపై మధ్య పెరిగిన గడ్డిని తొలగిస్తున్నామని నాల్గవ వార్డులో రోడ్లపై ఉన్నటువంటి కుండీలలో నిల్వ ఉన్న నీటిని తొలగించి కుండీలను బోర్లా పెట్టించడం జరిగిందని అన్నారు. ప్రజలు తమ ఇళ్లలో ఉన్న కుండీలలో నీరు నింపి వాడకుండా పెట్టవద్దని అలా ఉంచితే ఆ నీటిలో ఆంటీ లార్వా తయారై డెంగ్యూ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని కుండీలలో నిల్వ ఉన్న నీటిని మూడు రోజులకు ఒకసారి తొలగించాలని తెలిపినారు. అలాగే తడిపొడి చెత్త వేరు చేసి మున్సిపల్ ఆటోలకు అందివ్వాలని, మురికి కాలువలలో చెత్త వేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సానిటరీ ఇన్స్‌పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, అశోక్, నరేష్‌లు పాల్గొన్నారు.

## గణేషుని వద్ద కుంకుమ పూజలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 48వ డివిజన్ మారుతి నగర్‌లో మారుతి మిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేషుని వద్ద శుక్రవారం కుంకుమ పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణేషునికి కుంకుమ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మారుతి మిత్ర మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ముందస్తు హిందీ దివాస్ వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు హిందీ దివాస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందస్తు హిందీ దివాస్ వేడుకలలో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం, హిందీ భాష ప్రాధాన్యతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం హిందీ భాష ఉపాధ్యాయురాలు విజయశ్రీని ఘనంగా సన్మానించారు. హిందీ భాష నేర్చుకున్నట్లయితే ప్రపంచంలో ఏ దేశంలోనైన జీవించే అవకాశం లభిస్తుందని హిందీ భాష నేర్చుకోవడం అందరికి అవసరమన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బోయన్నగారి నారాయణ, ఉపాధ్యాయులు తాడూరి సంపత్‌కుమార్, మారేపల్లి రాజు, కొమురయ్య, నారాయణ, అజ్మీర కవిత విజయశ్రీలతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్,ప్రభాతవార్త:** సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలను ఘనంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని, అందుకు అధికారులు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజాపాలన దినోత్సవం నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలు జరుగుతాయని, ఐటీ, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని, సోమవారం మధ్యాహ్నం నాటికి ఏర్పాట్లు పూర్తిచేసి సన్నద్ధం కావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సెప్టెంబర్ 17న ఉదయం ముఖ్యఅతిథి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకావిష్కరణ చేసి, తమ సందేశాన్ని అందజేస్తారని, అనంతరం



స్టాల్స్ సందర్శన ఉంటుందని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవానికి జిల్లా అధికారులంతా తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమీషనర్ చాహత్ బజ్ పాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, మెప్మా పీడీ స్వరూపారాణి, డిపిఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంజీపీలో కలెక్టర్ ప్రావిణ్య బస

**కమలాపూర్, ప్రభాతవార్త:** హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల (ఎంజిపి) పాఠశాలలో హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ప్రత్యేక చొరవతో గురువారం రాత్రి బస చేసారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధేశాల మేరకు నెలలో గురుకుల పాఠశాల హాస్టల్‌లో ఒక రాత్రి బస కార్యక్రమంలో బాగంగా, కమలాపూర్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో కలెక్టర్ రాగా, ఎన్‌సిసి విద్యార్థినీలు బ్యాండ్ బృందం ఘనంగా స్వాగతం పలికారు. ఈ పర్యటన పాఠశాలలు మరియు హాస్టళ్లను తనిఖీ చేయడం, విద్యార్థులతో సంభాషించడం, హాస్టల్‌లో కల్పిస్తున్న సౌకర్యాలను అంచనా వేయడం వంటి ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య తరగతి గదులు, డార్మటరీలు, వంటగది, స్టోర్ రూంలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేసి, అక్కడే బస చేసారు. అనంతరం ఉదయం విద్యార్థినీలతో కలిసి మైదానంలో రన్నింగ్, వార్మప్, మెడిటేషన్, వాలిబాల్, షటిల్ వంటి ఆటలు ఆడి విద్యార్థినుల్లో ఉత్సాహాన్ని నింపారు. పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు,



విద్యార్థినీలతో కలిసి కలెక్టర్ ప్రావిణ్య మొక్కలు నాటారు. విద్యార్థులకు ఉదయం అందించే అల్పాహారంలో భాగంగా కలెక్టర్ విద్యార్థినీలతో కలిసి రాగి జావా, టిఫిన్ చేసిరు. డైనింగ్ హాల్‌కు సంబంధించిన రిజిస్ట్రర్స్, ఫుడ్ మెనూ, మెడికల్ తదితర రికార్డులను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలలో విద్యార్థులకు వసతుల కల్పన, వారికి అందించే ఫుడ్ మెనూ స్వయంగా పర్యవేక్షించేందుకు రాత్రి బస చేయడం జరిగిందన్నారు. కమలాపూర్ గ్రామంలో విద్యార్థినీలతో మాట్లాడి భోజన మెనూ, వసతి, పుస్తకాలు, దుస్తుల గురించి అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. ఫుడ్ విషయంలో ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. విద్యార్థినులు కడ తమకు మంచి భోజనం అందిస్తున్నారని, విధ్యా విధానం కూడా తమకు చాలా బాగుందని తెలిపారన్నారు. స్కూల్, కాలేజీలకు ఎమైన అవసరం ఉన్నాయో అని కలక్టర్ అడుగగా విద్యార్థినీలు బెంచీలు, కంపౌండ్ వాల్, తదితర మరమ్మత్తులు గురించి కలెక్టర్ దృష్టికి తీసుకోచ్చారన్నారు. దీనిపై స్పందిస్తూ ప్రతిపాదనలు పంపాలని ప్రిన్సిపాల్‌కు ఆధేశాలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో డిఆవో వాసంతి, ఆర్డివో వెంకటేష్, ఎంజిపి ఆర్సివో రాజ్‌కుమార్, ప్రిన్సిపల్ సౌజన్య, తహసిల్దార్ సురేష్, ఎంపిడివో బాబు, కుమార్‌లతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి సైన్స్ మ్యూజియం సందర్శించాలి





**- సెలవు రోజుల్లోనూ సందర్శనకు అవకాశం**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్,ప్రభాతవార్త:** నగరంలోని పురాతన పాఠశాలలో ఆధునీకరించిన సైన్స్ మ్యూజియాన్ని ప్రతి విద్యార్థి సందర్శించాలని, ఇందుకు ఒక ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యాధికారిని ఆదేశించారు. సైన్స్ మ్యూజియాన్ని శుక్రవారం కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా మ్యూజియంలోని మినీ ప్లానిటోరియం, డైనోసారోస్, బయాలజికల్, వివిధ రకాల సైన్స్ పరికరాలను పరిశీలించారు. కరోనా సమయంలో మూతపడిన ఈ మ్యూజియాన్ని తిరిగి ప్రారంభించామని తెలిపారు. విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించే ఎన్నో పరికరాలు ఇక్కడ ఉన్నాయని అన్నారు. మ్యూజియం నిర్వహణకు సిబ్బందిని కేటాయిస్తామని తెలిపారు. అనంతరం పిల్లల సందర్శనకు అనుమతి ఇవ్వాలని సైన్స్ అధికారి జైపాల్ రెడ్డిని ఆదేశించారు. ప్రతి విద్యార్థి సైన్స్ మ్యూజియాన్ని సందర్శించేలా ప్రణాళిక ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాధికారికి సూచించారు. సెలవు రోజుల్లోనే విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. సోలార్‌తో నడిచే వివిధ రకాల యంత్రాలు, ట్రాఫిక్ లైట్స్ వంటివి ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి పరికరం వద్ద విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరణ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, ఎంఈఓ మధుసూదన్, డిసిబి సెక్రటరీ స్వదేశ్ కుమార్, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే పిల్లలకు ఆరోగ్యం: డీఆర్డీఓ శ్రీధర్

**మానకొండూర్, ప్రభాతవార్త:** పౌష్టికాహారంతోనే పిల్లలుఆరోగ్యంగాఉంటారనిమండల ప్రత్యేక అధికారి డీఆర్డీఓ శ్రీధర్ తెలిపారు. శుక్రవారం మానకొండూర్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సభ, పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికిఎంపీడీవో వరలక్ష్మి, డిఆర్డీఓ శ్రీధర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేస్తుందని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు ప్రతినెల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తల్లిపాలప్రాముఖ్యత, లోపపోషణ, సీజనల్‌వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ముందుగా పిల్లలకు, తల్లులకు వైద్య అధికారి పరీక్షలు నిర్వహించారు. గర్భవతులకు, కిశోరబాలకలకు ఎనీమియా పరీక్షలు నిర్వహించారు. అనంతరం పిల్లలకు అన్న ప్రాసన నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, డాక్టర్ స్వప్న, ఏఎన్ఎం సుమతి, పోషణ అభియాన్ బీసీ ప్రణీత, అంగన్వాడీ టీచర్, తల్లులు, గర్భిణీలు పాల్గొన్నారు.

# నిమజ్జనోత్సవాలు శాంతియుతంగా నిర్వహించాలి

మొదటి పేజి తరువాయి...





నిమజ్జనం ఏర్పాట్లును ప్రభుత్వ విప్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ పోలీస్ శాఖ వారి యొక్క సలహాలు పాటించాలని అన్నారు. భక్తి శ్రద్దలతో వినాయక నిమజ్జనం ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. వేడుకలకు ప్రభుత్వం సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. అధికారులు సూచనలు మండపాల నిర్వహాకుడలు యువత స్థానిక ప్రజాప్రతినిధులు పాటించి సహకరించాలని కొరారు. ఉత్సవాలు శాంతియుత వాతవరణంలో జరుపుకోవాలని అన్నారు. పోలీస్ శాఖ నిబందనలు మండప నిర్వహకులు పాటించాలని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ శాఖ అధికారులకు సూచించారు. సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. సెస్, అగ్ని మాపక శాఖ మత్స్య శాఖ అధికారులు అందుబాటులో ఉండాలని అన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీబేగ్ తహసిల్దార్ ఎండి షరీఫ్ మొహియుద్దిన్, మహేందర్ రెడ్డి మాజి డిసిసి నాయకులు నాగుల సత్యనారయణ, సంగీతం శ్రీనివాస్, సూర దేవరాజు, నాయకులు పాల్గొన్నారు.

## రామగుండంలో పవర్ ప్లాంట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల

**సిఎంను కలిసిన కృతజ్ఞతలు తెలిపిన రామగుండం ఎమ్మెల్యే**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండంలోని 62.5 మెగవాట్ల బి థర్మల్ పవర్ ప్లాంట్ స్థానంలో 800 మెగావాట్ల కొత ్త ప్లాంట్ ఏర్పాటుకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇటీవల గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ం ా జ ్ ం . ా క ్ ా ం ్



మర్యాపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి రామగుండం నియోజక వర్గ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. పవర్ ప్లాంట్‌కు సంబంధించి అన్ని రకాల వనరులు రామగుండం లో ఉన్నాయని, జెన్‌కో లేక సింగరేణి ఆధ్వర్యంలో పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని, వీలైనంత త్వరగా పవర్ ప్లాంట్ ఏర్పాటుకు త్వరగా పవర్ ప్లాంట్ ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టాలని సిఎంను కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్లాంట్ ఏర్పాటు వల్ల రామగుండంలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయని, అంతేగాకుండా రామగుండం ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని సిఎంకు తెలియజేసినట్లు తెలిపారు. ప్లాంట్ ఏర్పాటు విషయంలో అన్ని రకాలుగా సహకారం అందిస్తానని, వీలైనంత త్వరగా పనులను ప్రారంభమయేలా చూస్తానని సిఎం సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.





